# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

బుధవారం 26, మార్చి 2025 | 16 పేజీలు




## సజావుగా ధాన్యం కొనుగోలు జరిగేలా పటిష్ట కార్యాచరణ

కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

9వ పేజీలో...

# నెరవేరనున్న భక్తుల.. నిరీక్షణ

**దేవస్థాన అభివృద్ధికి కంకణబద్ధమైన కాంగ్రెస్ సర్కార్**

- టెంపుల్‌సిటీగా తీర్చిదిద్దేందుకు సన్నాహాలు
- మొదలుకానున్న మాఢవీధుల అభివృద్ధి పనులు
- భూసేకరణకు రూ.34కోట్లు నిధులు విడుదల
- సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం పట్ల వెల్లువెత్తుతున్న హర్షాతిరేకాలు
- భద్రాద్రి అభివృద్ధిపై మంత్రి తుమ్మల చొరవ అభినందనీయం







**భద్రాచలం, ప్రభాతవార్త :** దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం తెలంగాణకే తలమానికం. అటువంటి దేవాలయం గత పాలకుల వలన తీవ్ర నిరాధారణకు గురైంది. ఆనాధిగా వస్తున్న ఆచారాలను సైతం తుంగలో తొక్కింది. ప్రభుత్వ లాంఛనాలతో శ్రీరామనవమి నాడు స్వయంగా ముఖ్యమంత్రిచే పట్టువ్రస్త్రాలు సమర్పించాలనే ఆచారాన్ని విస్మరించింది. ఇక అభివృద్ధి మాటకు వస్తే ఎన్నో హామీలు ఇచ్చారు. కానీ అవి నీటి మూటలుగా మిగిలాయి. ర్రాష్టంలో నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ భద్రాద్రి రామయ్యపై ఉన్న మక్కువను, చిత్తశుద్ధిని నిరూపించుకుంటున్నాయి. దీనికి తోడు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక దృష్టి సారించడం అభినందనీయం.

2వ పేజీలో...



# దండకారణ్యంలో మరో.. ఎన్‌కౌంటర్

- ముగ్గురు మావోయిస్టుల మృతి
- మృతుల్లో వరంగల్ వాసి
- దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు సారయ్య అలియాస్ (సుధీర్)
- ఇతనిపై రూ.25 లక్షల రివార్డు






2వ పేజీలో...

**చర్ల : మార్చి 25,(ప్రభాతవార్త)** దండకారణ్యంలో మారోసారి కాల్పుల మోతతో దద్దరిల్లింది. వరుస ఎన్ కౌంటర్లతో అటవి ప్రాంతంలో నెత్తుటి ఏరులై పారుతుంది. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా విధించిన డెడ్ లైన్ కల్లా మావోల ఏరివేత ఇక



3వ పేజీలో...

# బేతాళపాడు వాగులో బోల్తా పడ్డ ట్రాలీ వాహనం

- 27 మంది కూలీలకు గాయాలు
- సహాయక చర్యలు చేపట్టిన పోలీసులు
- ముగ్గురి పరిస్థితి విషమం
- మెరుగైన చికిత్స కోసం వరంగల్, హైదరాబాద్, ఖమ్మం తరలింపు

**జూలూరుపాడు, మార్చి 25 - ప్రభాతవార్త:** మండల పరిధిలోని బేతాళపాడు పెద్ద వాగుపై నుండి అదుపుతప్పి కూలీలతో వెళుతున్న టాటా ట్రాలీ మంగళవారం ఉదయం బోల్తా పడింది. చీపురుగూడెం ఎలకలొడ్డు బాడవపోడు లౌక్య తండాలకు చెందిన సుమారు 30 మంది కూలీలు మొక్కజొన్న కంకులు విరిచేందుకు బయలుదేరారు. వాగు వద్దకు రాగానే టైర్ పంచర్ కావడంతో అదుపుతప్పిన ట్రాలీ వాగులో పడింది. దీనిలో ప్రయాణిస్తున్న 27 మందికి గాయాలు అయ్యాయి.

# నెరవేరనున్న భద్రాద్రి భక్తుల నిరీక్షణ

**(మొదటి పేజీ తరువాయి..)**

టెంపుల్‌సిటీగా తీర్చిదిద్దేందుకు, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తుంది. ఈ తరుణంలో ముందుగా మాఢవీధుల అభివృద్ధికై నిర్ణయించుకొగా భూ సేకరణకు రాష్ట్ర ప్రభుత్వం రూ.34కోట్లు విడుదల చేస్తూ జీవో జారీ చేసింది. సీఎం రేవంత్‌రెడ్డి నిధులు విడుదల చేయడం పట్ల భద్రాద్రి రామయ్య భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి భద్రాద్రి దేవస్థానం ఆధ్వర్యంలో జరిగే శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని దేవస్థాన యంత్రాంగం దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖచే ఆహ్వానం పలకగా ఈ సారి ఖచ్చితంగా కళ్యాణానికి వస్తానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. అదేవిధంగా మాఢ వీధుల అభివృద్ధి కొరకు తయారు చేసే ప్రతిపాదనలు ఎక్కడ వరకు వచ్చాయని అధికార యంత్రాంగంతో సమీక్ష నిర్వహించారు. నివేదికలు త్వరిత గతిన పంపాలని ఆదేశించారు. దీంతో ఈ సారి భద్రాద్రి రామయ్యకు ప్రభుత్వం నుంచి అధికార లాంఛనాలతో దక్కుతున్నాయని రామయ్య భక్తులు సంతోషం వ్యక్తం చేయగా అది మరిచేలోపు మాఢవీధుల అభివృద్ధి కొరకు భూసేకరణకై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రూ.34కోట్లు విడుదల చేయడంతో హర్షం వ్యక్తం చేశారు.

**-భద్రాద్రి అభివృద్ధిపై మంత్రి తుమ్మల చొరవ అభినందనీయం**

భద్రాచలం అభివృద్ధి పట్ల ఆది నుంచి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన మార్క్‌ను చూపిస్తూనే ఉన్నారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్న సమయంలో గోదావరి వరదల నుంచి భద్రాచలంను కాపాడాలని కరకట్ట నిర్మాణ అంశాన్ని నాటి టీడీపీ ప్రభుత్వం ముందు ప్రతిపాదించి నిధులు మంజూరు చేయించి దగ్గరుండి మరీ కరకట్టను పటిష్టంగా వేయించారు. నాడు వేసిన కరకట్ట 2022వ సంవత్సరంలో వచ్చిన గోదావరి జలప్రళయానికి చెక్కుచెదరలేదు. అదేవిధంగా స్వరాష్ట్రం సిద్ధించిన అనంతరం గోదావరి పుష్కరాల సమయంలో భద్రాచలంలోనే బస చేసి భక్తులకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పర్యవేక్షించారు. అనునిత్యం అధికారులను అప్రమత్తం చేశారు. ఇటీవల నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రి హోదాలో భద్రాచలంకు వచ్చినప్పుడు నత్తనడకన సాగుతున్న రెండవ వంతెన పనులను పరిశీలించారు. సదరు కాంట్రాక్టర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మట్టి సమస్య ఉందని కాంట్రాక్టర్లు చెప్పడంతో చంద్రమండలం నుంచి తీసుకొస్తున్నావా అంటూ మండిపడ్డారు. మంత్రి మండిపాటు వలన కరకట్ట నిర్మాణం త్వరగా పూర్తియ్యింది. అదేవిధంగా భద్రాచలంకు ఆనుకుని ఉన్న 5 పంచాయతీలు ఆంధ్రలో విలీనం అవ్వడంతో భద్రాచలం నష్టపోయిన అంశాలను ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు తెలియజేశారు. తన నాడిని వివరించారు. అదే తరహాలో నూతనంగా భద్రాచలం మాఢవీధుల అభివృద్ధిపై కూడా మంత్రి తుమ్మల ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిచే నిధులు విడుదల చేయించడం పట్ల అటు భద్రాచలం ప్రజానీకం, ఇటు రామభక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తుమ్మల నాగేశ్వరరావు సేవలను కొనియాడుతున్నారు.

## అకాల వర్షంతో అపరాలు, మామిడిరైతులకు నష్టం

**-మొక్కజొన్న పంటను పరిశీలించిన ఏఓ రాంజి**

**బయ్యారం,మార్చి25,ప్రభాతవార్త:** బయ్యారం మండలంలో అకాల వర్షంతో వడగళ్ల వాన ఉమ్మడి కంబాలపల్లి, కొత్తపేట, ఇర్సులాపురం పరిధిలో గాలివాన దుమారంతో మామిడితోటల్లో పూత, పింద దశలో ఉన్న కాత నెలరాలింది. మండలంలో సోమవారం, మంగళవారం రెండు రోజులు అకాల వర్షం పడడంతో మొక్కజొన్న, అపరాలు పండించిన రైతులకు వడగాళ్ల వానతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లినట్లు తెలిపారు. రానున్న రెండు రోజుల్లో 40 నుండి 50కిలోమీటర్ల వేగంతో గాలితో కూడిన వడగాళ్ల వాన పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచించింది. సోమవారం కురిసిన వర్షానికి మొక్కజొన్న నెలవాలింది. అది కోసే దశలో ఉండడం వల్ల పెద్దగా నష్టం వాటిల్లలేదని, పర్యవేక్షించిన మండల వ్యవసాయ అధికారి రాంజి ఒక ప్రకటనలో తెలిపారు. అపరాలు సాగుచేసే రైతులు, మొక్కజొన్న పంటలను రైతులు టార్పలిన్ల ద్వారా పంటను భద్రపర్చుకోవాలని సూచించారు. బీరోని మడవ గ్రామంలో కురిసిన వడగాళ్ల వనకు దెబ్బతిన్న మొక్కజొన్న పంటను మండల వ్యవసాయ అధికారి బానోత్ రాంజి, వ్యవసాయ విస్తరణ అధికారి శిరీష పరిశీలించారు. పంట నష్ట వివరాలను అడిగి గుగులోతు వీరన్న, రాంబాబు, గణేష్ మొక్కజొన్న పొలాలను పరిశీలించారు. పంట నష్టం వివరాలు ఆధారంగా ప్రాథమిక రిపోర్ట్ తయారుచేసి ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందన్నారు.



## దండకారణ్యంలో మరో ఎన్‌కౌంటర్

**(మొదటి పేజీ తరువాయి..)**

షూరా...? అనిపిస్తుంది.తాజా సంఘటనలు బట్టి చూస్తే ఒక వైపు ఎన్ కౌంటర్లు మరోవైపు లొంగుబాట్లు భారీగా పట్టుబడుతున్న ఆయుధాలతో మావోయిస్టుల మనుగడ ప్రశ్నార్థంగా మారింది... చత్తీస్‌గఢ్ లోని దంతెవాడ బీజాపూర్ జిల్లా సరిహద్దులో ని గీదం పోలీస్ స్టేషన్ పరిధిలోని గిర్సాపర నెల్గోడ బొడ్గా ఇకెలి గ్రామాల సరిహద్దు ప్రాంతాలలో నక్సల్స్ ఉనికిని కనిపెట్టిన నిఘా వర్గాల సూచనలతో దంతెవాడ డీఆర్జీ బస్తర్ ఫైటర్స్ నక్సల్స్ కోసం సెర్చ్ ఆపరేషన్ చేపట్టింది.ఈ క్రమంలో మంగళవారం ఉదయం మావోల స్థావరాన్ని గుర్తించి కాల్పులు జరిపారు.ఈ కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతిచెందారు.మృతుల్లో మావోయిస్టు అగ్రనేత దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు సారయ్య ఆలియాస్ సుధీర్ సుధాకర్ ( మురళి ) ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.ఇతని తలపై చత్తీస్ ఘడ్ లో 25 లక్షల రివార్డు ఉంది. ఏకే 47 ఆయుధం కలిగిఉన్నాడు ఇతని స్వస్థలం తెలంగాణా రాష్ట్రం వరంగల్ వాసిగా గుర్తించారు. మరో ఇద్దరు ఎస్ ఎస్ జడ్ సిఎం కమిటీ సభ్యులు మన్ను బర్సా పండరు అటరా ఇరువురిపై 4 లక్షల రివార్డు కలిగిఉన్నారని బస్తర్ రేంజి ఐజీ పి.సుందర్ రాజ్ దంతెవాడ డిఐజి కమలోచన్ కశ్యప్ తెలిపారు.ఈ ఎన్ కౌంటర్ అనంతరం వారు మాట్లాడుతూ మావోయిస్టుల పై నిషేధం కొనసాగుతుందని మావోయిస్టు కార్యకలాపాలను అణిచివేసేందుకు భద్రతా బలగాలు చురుగ్గా పనిచేస్తున్నాయి. 83రోజుల వ్యవధిలో జరిగిన వివిధ ఎన్ కౌంటర్లలో ఇప్పటి వరకు 100 మంది మావోయిస్టులు మృతిచెందారని పదుల సంఖ్యలో లొంగుబాట్లు జరిగాయని తెలిపారు. నక్సల్స్ వ్యతిరేక కార్యకలాపాలలో ప్రభుత్వం పోలీస్ శాఖ ఆదేశాల మేరకు బస్తర్ ప్రాంతంలో డిఆర్జీ ఎస్టీఎఫ్ బస్తర్ ఫైటర్స్ కోబ్రా సిఆర్పీఎఫ్ బిఎస్ ఎఫ్ ఐటిబిటి సిఎఎఫ్ బలగాలు మోహరించడం జరిగిందని ఈ ప్రాంతంలో శాంతియుత వాతావరణాన్ని కల్పించేందుకు అవి కృషిచేస్తున్నాయని ఐజీ సుందర్ రాజ్ మరోమారు స్పష్టంచేసారు. ముగిసిన "సారయ్య" ఉద్యమ ప్రస్థానం.. దంతెవాడ బీజాపూర్ జిల్లాల సరిహద్దు గీదం పోలీస్ స్టేషన్ పరిధిలోని గిర్సాపర నెల్గోడ బొడ్గా ఇకెలి అటవి ప్రాంతంలో మంగళవారం జరిగిన ఎన్ కౌంటర్ లో ముగ్గురు మావోయిస్టులు మృతిచెందారు.మృతుల్లో మావోయిస్టు అగ్రనేత వరంగల్ వాసి అంకేశ్వరపు సారయ్య ఆలియాస్ సుధీర్ సుధాకర్ ( మురళి ) ఉన్నాడు.వరంగల్ లోని మడిగొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని తారలపల్లి గ్రామానికి చెందిన ఆకేశ్వరపు వెంకటయ్యకు రవి సారయ్య ఇద్దరు కొడుకులు కాగా సారయ్య ముప్పై ఏళ్ల క్రితం ఆ ప్రాంతంలో రజాకార్లు భూస్వాములు పెద్దదార్లపై పోరాడుతున్న నక్సల్స్ పట్ల ఆకర్షితుడై ఉద్యమబాట పట్టాడు. మావోయిస్టు ఉద్యమంలో అంచెలంచెలుగా ఎదిగిన ఆయన ప్రస్తుతం దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడుగా పనిచేస్తున్నాడు.ఇతని తలపై ఇరవై ఐదు లక్షల రివార్డు ఉంది.తాజాగా జరిగిన ఎన్ కౌంటర్లో మృతిచెందటంతో గ్రామంలో కుటుంబ సభ్యుల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.

## ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాన్ని నిలిపివేయాలి

**-కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చిన భూపోరాట కమిటి**

**నర్సంపేట, మార్చి 25, ప్రభాతవార్త**



పట్టణంలో ని మహబూబాబాద్ రోడ్డులో సర్వే నెంబర్ 121 ప్రభుత్వ భూమిలో ఓ ప్రభుత్వ ఉద్యోగి భూమి కబ్జా చేసి అక్రమంగా ఇంటి నిర్మాణం చేపడుతున్నారని వెంటనే ఈ నిర్మాణాన్ని ఆపివేయాలని భూపోరాట కమిటి కన్వీనర్ మంద ప్రకాష్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ సత్యశారద దేవికి మంగళవారం వినతిపత్రం ఇచ్చిరు. 121వ సర్వే నెంబర్‌లో 4.06 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని అట్టి భూమిని కొంద మంది ఆక్రమించడానికి ప్రయత్నం చేయగా 2010 సంవత్సరం నుంచి 16 సంవత్సరాల వరకు రామ్‌నగర్ కాలనికి చెందిన దళితులు 300 మంది ఇండ్లు లేని నిరుపేదలు గుడిసెలు వేయగా అప్పటి రెవిన్యూ అధికారులు 22మందిపై కేసు నమోదు చేసి జైలుపు పంపారన్నారు. 2011లో అప్పటి స్పెషల్ డిప్యూటి కలెక్టర్ ఆధ్వర్యంలో సర్వే చేయించి అట్టి భూమి చుట్టు హద్దు రాళ్లు ఏర్పాటు చేశారన్నారు. ఇండ్లు లేని నిరుపేదలకు పట్టాలిప్పిస్తామని హామి ఇచ్చారన్నారు. అప్పటి నుండి నిరుపేదలు ఇండ్ల పట్టాల కోసం అధికారుల చుట్టు తిరుగుతూనే ఉన్నారని అన్నారు. ఈ మధ్య కాలంలో ఓ ప్రభుత్వ ఉద్యోగి భూమిని కబ్జా చేసి ఇంటి నిర్మాణం చేస్తుండగా దళిత సంఘాల ఆధ్వర్యంలో ఇంటి నిర్మాణాన్ని ఆపే ప్రయత్నం చేస్తుంటే అట్టి ప్రభుత్వ ఉద్యోగికి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోతు లక్ష్మణ్‌నాయక్ అండగా ఉండి రౌడి ఇజం చేస్తూ దళితులను బెదిరింపులకు గురి చేస్తున్నారన్నారు. ఇట్టి విషయమై ఈ నెల 12న నర్సంపేట తహసీల్దార్‌కు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని అనేక దఫాలుగా ప్రభుత్వ భూమిని కాపాడటానికి భూపోరాట కమిటి ఆధ్వర్యంలో పోరాటం చేస్తున్నప్పటికి అక్రమణదారు ఎటువంటి అనుమతి లేకుండా రాత్రి వేళల్లో ఇంటి నిర్మాణం చేపడుతున్నాడని అన్నారు. ఇప్పటికైనా అట్టి భూమిని కాపాడి దళితులకు పట్టాలిచ్చి ఆదుకోవాలని కోరారు. ఆయనతో పాటు పోరాట కమిటి సభ్యులు వేల్పుగొండ రాజు, గొర్రె శాంతిబాబు, బోడ సంజీవ, బొచ్చు భాస్కర్, తాళ్లపెల్లి సరిత, బీర్ల రాజు, గనిపాక ఇంద్ర తదితరులు ఉన్నారు.

# పలుగుపార పట్టిన జిల్లా కలెక్టర్

**- ఉపాధి హామీ పనులు పరిశీలించిన కలెక్టర్**

**రఘునాథపల్లి, మార్చి 25 ప్రభాతవార్త :** ఆయన ఓ జిల్లా పాలనాధికారి..... ప్రజాతో మమేకమవుతూ, ఎందరికో ఆదర్శంగా, నిర్వహనంగా నిలుస్తూ పలుగు, పార చేత పట్టి కూలీలతో కలిసి పని చేశారు. మంగళవారం రఘునాథపల్లి మండలంలోని గోవర్ధనగిరి గ్రామ శివారులో జరుగుతోన్న ఉపాధిహామీ పథకం కింద ఆర్బీ రోడ్డు పనులను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ స్వయంగా కూలీలతో కలిసి కూలీ పనిచేశారు. ఈసందర్భంగా కూలీల సమస్యలు, కల్పిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. కూలీల కుటుంబ వివరాలు,



ఉపాధిహామీ కూలీ డబ్బులు, పనివేళలు, తదితరాల విషయాలను అడుగుతూ, వారితో హాయిగా ముచ్చటిస్తూ, స్ఫూర్తిని కలిగించారు. ఈసందర్భంగా ఎంత మంది ఇక్కడ ఈ కూలీ పనులు చేస్తున్నారు? వారి పని వేళలు ఎప్పటివరకు? రోజుకు ఎంత మేర కొలతతో పనులు చేస్తున్నారు? వంటి వివరాలపై ఆరాతీశారు. ఈ మేరకు అధికారులు స్పందిస్తూ 143మంది ఈ కూలీ పనులు చేస్తున్నారన్నారు. ఎండాకాలం దృష్ట్యా వారి పని వేళలు ఉదయం 7 నుంచి 11 వరకు అని అన్నారు. అదే విధంగా తాగునీరు, నీడ తదితర మౌలిక సదుపాయాల కల్పనపై సంతృప్తి వ్యక్తం చేశారు. వేసవి ప్రభావం ఎక్కువగా ఉన్నందున వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. శరీరం నిర్జలీకరణ (డీ హైడ్రేషన్)కు గురికాకుండా సరిపడా స్వచ్ఛమైన తాగునీరు, ఉత్తేజితులయ్యేందుకు గాను ఓఆర్ఎస్ నీటిని క్రమం తప్పకుండా తాగాలని, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కూలీలకు సూచించారు. అనంతరం కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్ లను కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట డీఆర్డీఏ వసంత, ఎంపిడిఓ శ్రీనివాస్, ఏపీఎంలు, ఉపాధి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బేతాళపాడు వాగులో బోల్తా పడ్డ ట్రాలీ వాహనం

- 27 మంది కూలీలకు గాయాలు
- సహాయక చర్యలు చేపట్టిన పోలీసులు
- ముగ్గురి పరిస్థితి విషమం
- మెరుగైన చికిత్స కోసం వరంగల్, హైదరాబాద్, ఖమ్మం తరలింపు



జూలూరుపాడు, మార్చి 25 - ప్రభాతవార్త:



మండల పరిధిలోని బేతాళపాడు పెద్ద వాగుపై నుండి అదుపుతప్పి కూలీలతో వెళుతున్న టాటా ట్రాలీ మంగళవారం ఉదయం బోల్తా పడింది. చీపురుగూడెం ఎలకలొడ్డ బాడవపోడు లౌక్య తండాలకు చెందిన సుమారు 30 మంది కూలీలు మొక్కజొన్న కంకులు విరిచేందుకు బయలుదేరారు. వాగు వద్దకు రాగానే టైర్ పంచర్ కావడంతో అదుపుతప్పిన ట్రాలీ వాగులో పడింది దీనిలో ప్రయాణిస్తున్న 27 మందికి గాయాలు అయ్యాయి. సమాచారం తెలుసుకున్న వెంటనే స్థానిక పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ట్రాక్టర్ సహాయంతో ట్రాలీని బయటకు తీశారు 108 వాహనం ద్వారా గాయపడిన వారిని కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు గాయపడిన వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ ఎంజీఎం హైదరాబాద్ ఖమ్మం ఆసుపత్రికి తరలించారు ఏడుగురికి కాళ్లు చేతులు విరుగగా 8 మంది కి స్వల్ప గాయాలయ్యాయి గాయపడిన వారంతా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు కూలీలతో వెళుతున్న ట్రాలీ బోల్తాబడ్డ సమాచారం తెలిసిన వెంటనే ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు సంఘటన స్థలానికి చేరుకున్నారు. బంధువుల కుటుంబ సభ్యుల ఆర్త నాదాలతో అ ప్రాంతమంతా గందరగోళంగా మారింది.





# న్యాయవాది కార్లను దగ్ధం చేసిన దుండగులు

- సీసీ కెమేరాకు చిక్కిన సంఘటన

కొత్తగూడెం క్రైం, మార్చి 25 - ప్రభాతవార్త:





తన ఇంటి ముందు ఉంచిన కార్లను గుర్తు తెలియని వ్యక్తులు దగ్ధం చేసిన సంఘటన సోమవారం రాత్రి చోటు చేసుకుంది. ఎవరో తమపై కక్ష్యగట్టి ఇలాంటి దారుణానికి ఒడిగట్టి ఉంటారని చెప్తున్నారు. అయితే తమ ఇంటి ముందు ఏర్పాటు చేసిన సీసీ కెమేరాల ఆధారంగా అసలు విషయం బయటపడింది. ఇది గమనించిన వారు ఫైర్ ఇంజన్‌కు సమాచారం ఇవ్వడంతో మంటలను ఆర్పివేశారు. అప్పటికే రెండు కార్లు కాలి బూడిదయ్యాయి. వివరాలిలా ఉన్నాయి.. కొత్తగూడెం మున్సిపాలిటీ రామవరం సుభాష్ చంద్రబోస్ నగర్‌లో ప్రముఖ న్యాయవాది జి.కె. సంపత్ కుమార్‌కు చెందిన 2 కార్లకు అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. ఈ మంటల్లో రెండు కార్లు పూర్తిగా అగ్ని ఆహుతి అయ్యాయి.. దింతో అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకుని ఫైర్ సిబ్బంది మంటల్ని అదుపు చేసారు. దినిపై బాధితుడు సంపత్ 2వ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు. ఫిర్యాదు తీసుకున్న పోలీసులు ఇది ఆకతాయిలా లేక ఆయన ప్రత్యర్థులా అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు.

# మద్యం మత్తులో దూసుకెళ్ళిన డీసీఎం వ్యాన్

పెనుబల్లి, మార్చి 25, ప్రభాతవార్త



మద్యం మత్తులో ఉన్న ఓ డీసీఎం వ్యాన్ డ్రైవర్ నిర్వాకం వలన మండల పరిధిలోని లంకాసాగర్ క్రాస్ రోడ్ వద్ద హైవే ప్రక్కన ఉన్న బస్ షెల్టర్‌ను ఢీకొని, దాని ఎదురుగా ఉన్న బార్బర్ షాప్‌ను కూడా ఢీకొని దూసుకెళ్ళింది. లంకాసాగర్ క్రాస్ రోడ్ వద్ద మంగళవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో సత్తుపల్లి నుండి ఖమ్మం వైపు వెళుతున్న డిసిఎం వ్యాన్ డ్రైవర్ మద్యం మత్తులో ఉండి అతి వేగంగా వెళుతూ క్రాస్‌రోడ్ వద్ద ఉన్న బస్ షెల్టర్‌ను ఢీకొట్టి ఎదురుగా ఉన్న మంగలి షాప్‌ను ఢీకొట్టడంతో బస్ షెల్టర్, మంగలి షాప్ పూర్తిగా ధ్వంసమయ్యాయి. బస్‌షెల్టర్ వద్ద, మంగలి షాప్ వద్ద నిత్యం రద్దీగా ఉంటున్న మంగళవారం



ఆ ప్రదేశంలో ఎవరూ లేకపోవడం వలన ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. మద్యం మత్తులో ఉన్న డ్రైవర్ సృష్టించిన భీభత్సానికి ఆ పరిసరాల్లో ఉన్న పలువురు నివాస గృహాలు వారు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఎటువంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. సంఘటనా స్థలానికి చేరుకున్న వీయం. బంజర్ పోలీస్‌లు ప్రమాదానికి గురైె మద్యం మత్తులో ఉన్న వ్యాన్ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎన్. వెంకటేష్ తెలిపారు.

## నేరాలు-దారుణాలు

# మంటల్లో మోటర్లు దగ్ధం





పినపాక ప్రభాత వార్త, మార్చి 25:

మండల పరిధిలోని జానంపేట గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. మంటల ఒక్కసారిగా పెరిగి సమీపంలో ఉన్న గ్రామ పంచాయతీ మోటర్లు మూడు మంటల్లో కాలిపోయాయి. మంటల్లో విద్యుత్ తీగ,మోటార్ పైప్ తెగిపోయి మోటార్ లు బోరులో పడిపోయాయి. గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో పంచాయతీ మోటార్లు కాలిపోవడంతో ఆర్థికంగా నష్టం జరిగింది అని పంచాయతీ కార్యదర్శి రహీం తెలియజేశారు. మంటలు అంటుకున్న విషయం గమనించి సిబ్బంది పంచాయతీ ట్రాక్టర్ సహాయంతో మంటలు అదుపు చేసినట్టు తెలిపారు.

# పంట పొలాల్లో అమర్చిన సీసీ కెమెరా



అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి 25 :

ఇప్పటివరకు సీసీ కెమెరాలను వీధుల్లో, దుకాణాలలో, ఇళ్లల్లోనే చూశాం. దొంగతనాలు, ప్రమాదాలను పసిగట్టేందుకు వినియోగించే ఈ నిఘా నేత్రం ఇప్పుడు పంట పొలాలకూ విస్తరించింది. నేర పరిశోధన, విచారణలో పోలీసులు విరివిగా వాడే సాంకేతిక సాధనం ఇది ఓ మహిళా రైతు తన కూరగాయలు చేనులో దొంగల భారీ నుండి తప్పించుకునేందుకు తన కూరగాయలు పండించే వ్యవసాయ పొలంలో సోలార్ తో నడిచే సీసీ కెమెరాలు అమర్చుకున్నారు. ఈ నేపథ్యంలో మహిళ రైతు పడిదం వరలక్ష్మి మాట్లాడుతూ నీళ్ల మోటర్ ను మరియు దిగుబడి వచ్చే సమయంలో కొందరు దొంగలు పంటను ఎత్తుకెళుతున్నారని, దీంతో నష్టపోతున్నమని దొంగలబారి నుండి పంటను కాపాడుకునేందుకు పొలంలో సీసీ కెమెరా ఏర్పాటు చేసి పంటను రక్షించుకుంటున్నామని తెలిపారు.

# ఆశాలపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలి

**-ఆశాలకు ఫిక్స్‌గా రూ.18 వేలు ఇవ్వాలి**
**-సిఐటియు మండల కన్వీనర్ పాండవుల రామనాథం**
**-బూర్గంపాడులో ప్లే కార్డ్స్ తో ఆశాల నిరసన**



*బూర్గం పహాడ్ ,మార్చి 26,ప్రభాతవార్త:*
ఆరోగ్య రంగంలో ఆశాలు వెన్నెముక అని పెద్ద పీట వేస్తామని గొప్పగా పొగడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశాలను అరెస్టు చేయించడం, నిర్బంధించడం సరికాదని, ఆశాలపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలని సిఐటియు మండల కన్వీనర్ పాండవుల రామనాథం అన్నారు. బూర్గంపాడు మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకం గా సిఐటియు ఆధ్వర్యంలో ప్లే కార్డ్స్ తో నిరసన కా ర్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాం డవుల రామనాథం మాట్లాడుతూ ఆశాల సమ స్యలపై చలో హైదరాబాద్ కమీషనర్ కార్యాల యం ముట్టడిలో ఆశాలను అక్రమ అరెస్టు చే శారని ఆయన అన్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమా వేశాల సందర్భంగా ఆశాలకు ఫిక్స్ గా గౌరవ వేతనం రూ.18 వేలు నిర్ణయించాలని ఆయన అన్నారు. ఇతర సమస్యలు పరిష్కరించాలని, చలో హైదరాబాద్ కార్యక్రమంలో అడుగడుగు నా బస్టాండ్ రైల్వే స్టేషన్లలో అరెస్ట్ చేసి నిర్బంధించడం సరికాదని ఆయన పేర్కొన్నారు. ఆశాలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే గత ప్రభుత్వాలకు పట్టిన గతే ఈ ప్రభుత్వానికి కూడా పట్టుతుం దని ఆయన అన్నారు. రాబోయే జెడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని ఆయన అన్నారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకొని రాష్ట్ర నాయకత్వాన్ని చర్చలకు పిలిచి పరిష్కరించాలని ఆ యన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కెవి పిఎస్ మండల కన్వీనర్ రాయల్ వెంకటేశ్వర్లు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ ఈ తారా దేవి, ఎం.నాగమణి, టి. రత్న కుమారి, కే పార్వతి, పి చిట్టెమ్మ, జి.తిరుపతమ్మ, బి భారతి, జి నాగేశ్వరి, డిబాయమ్మ తదితరులు పాల్గొన్నారు.




## నూతన ఇరిగేషన్ ఈఈ జానికు సాదరస్వాగతం

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



భద్రాచలం నీటిపారుదల శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్ కార్యాలయం నందు నూతనంగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా బాధ్యతలు స్వీకరించిన జానీని ఆశాఖ అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి పులమొక్క అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జాని మాట్లాడుతూ భద్రాచలం నందు అధికారిగా బాధ్యతలు స్వీకరించడం చాలా సంతోషంగా ఉన్నదని, అటు రైతులకు, ఇటు ఉద్యోగస్తులకు అందుబాటులో ఉంటూ రాష్ట్ర అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు. ఈ సందర్భంగా టిఎన్జీస్ జనరల్ సెక్రెటరీ, గెజిటెడ్ అసోసియేషన్ జిల్లా ట్రెజరర్ బాలకృష్ణ, జిడ్డు తిరుపతి మాట్లాడుతూ కార్యనిర్వాహక ఇంజనీర్ అనేది ఎంతో బాధ్యతను కూడుకున్నదని, దానికి ఎస్‌ఎ జానీ వన్నె తీసుకొస్తారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ జిల్లా సెక్రెటరీ సామల శ్రీనివాస్, సూపర్డెంట్ బాలకృష్ణ, ట్రెజరర్ పడిగ నరసింహారావు, అనిల్ కుమార్, గాంధీ, లింగమూర్తి, బ్రహ్మారావు, ప్రమోద్, పాపారావు, రాజు, విజయ్, కుమారి, పవిత్ర, రాజేశ్వరి, రూప తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ తల్లి ఆలయంలో ప్రారంభమైన ఉగాది ఉత్సవాలు

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం పట్టణంలోని పాత ఎల్ఐసీ ఆఫీస్ రోడ్‌లో గల శ్రీ శివ ముత్యాలమ్మ తల్లి వారి ఆలయము నందు ఉగాది ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. అమ్మవార్లకు అభిషేకం నిర్వహించారు. నూతన పట్టు వస్త్రాలు అలంకరించారు. అనంతరం అర్చకస్వాములు పూజ కార్యక్రమం, దూప, దీప నైవేద్యాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు ఉంగరాల వెంకట్రావు, అధ్యక్షుడు హరిచంద్ర నాయక్, ఆలయ కమిటీ సభ్యులు, భక్త మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.

## నవోదయలో కిట్స్ విద్యార్థి ప్రతిభ

**-6వ తరగతి ప్రవేశ పరీక్షలో సీటు సాధించిన జుంజురి తనిష్కసింహా**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



జవహర్ నవోదయ విద్యాలయంలో 6వ తరగతి ప్రవేశాలకు జనవరి నెలలో నిర్వహించిన ఎంట్రెన్స్ పరీక్షల్లో దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న కిట్స్ క్యాప్టివేషన్ పాఠశాల విద్యార్థి, జుంజురి తనుష్కసింహా ప్రతిభను కనపరిచి నవోదయలో సీటును సంపాదించాడు. దుమ్ముగూడెం మండలం శ్రీనగర్ కాలనీ గ్రామానికి చెందిన జుంజురి తనుష్కసింహా రాష్ట్రంలో నవోదయలో ఉన్న 80 సీట్లలో సీటు సాధించడం పట్ల పలువురు అభినందించారు. పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడు ఎం.శ్రీనివాసరెడ్డి, ఇంగ్లీష్ టీచర్ వేములకావ్య, పలువురు సిబ్బంది తనుష్కసింహాను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.

## యోగాతో మనస్సు ప్రశాంతత

**-ధ్యానం వలన పలు అనారోగ్య సమస్యలు తొలుగుతాయి**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



యోగాతో మనస్సు ప్రశాంతత సాధించుకోవచ్చునని, ధ్యానంతో పలు అనారోగ్య సమస్యలు తొలుగుతాయని హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ ప్రతినిధులు సీతామహాలక్ష్మి, మోహన్, రామకృష్ణ పలువురు నిర్వాహకులు అన్నారు. దుమ్ముగూడెం గ్రామంలోని శ్రీముత్యాలమ్మ అమ్మవారి కళ్యాణమండపంలో హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా ధ్యాన, యోగ శిక్షణ తరగతులు మంగళశారం రెండవరోజు కొనసాగాయి. ఈ కార్యక్రమానికి పలువురు మహిళలు, పెద్దలు పాల్గొనగా ... సంస్థ ప్రతినిధులు యోగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. దుమ్ముగూడెం గ్రామపెద్దలు వై.రవికుమార్, మజ్జి సూర్యారావు, ఆలయ చైర్మన్ చుక్క గణేష్‌రెడ్డిలు పాల్గొని ధ్యానం, యోగ వలన కలిగే ఉపయోగాలను వివరించారు. బుధవారంతో యోగా శిక్షణ కార్యక్రమాలు పూర్తి అవుతాయని ఉచిత యోగా శిక్షణ కార్యక్రమాన్ని అందరూ ఉపయోగించుకోవాలని నిర్వహకులు తెలిపారు. దుమ్ముగూడెం గ్రామంలో యోగా శిక్షణ తరగతులకు సహకరించిన ముత్యాలమ్మ దేవాలయ చైర్మన్ చుక్కా గణేష్‌రెడ్డి, రుక్మిణి, తదితరులకు నిర్వహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీ.బీ.కే.రాజు, సత్యనారాయణ, నీరజమిశ్రా, ఆదిత్య, సుశీల, లావణ్య, వాణి, సాయిదీప్తిలతో పాటు దుమ్ముగూడెం పరిసర ప్రాంతాల మహిళలు, పెద్దలు పాల్గొన్నారు.

## ట్రాన్స్‌జెండర్ దీపును హత్యచేసిన హంతకుడిని ఉరితీయాలి

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



ఇటీవల ఆంధ్ర రాష్ట్రంలోని అనకాపల్లిలో దీపు అనే ట్రాన్‌జెండర్‌ను నమ్మించి సహజీవనం చేసి అతికిరాతకంగా హత్య చేసిన హంతకుడిని ఉరి తీయాలని ట్రాన్స్ జెండర్ (హిజ్రా) కమ్యూనిటీ - భద్రాచలం కమిటీ డిమాండ్ చేశారు. మంగళవారం భద్రాచలం పట్టణంలో అంబేద్కర్ సెంటర్ వద్ద కావాలి కావాలి న్యాయం కావాలి, జస్టిస్ ఫర్ దీపు అంటూ నినదిస్తూ కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం బీ.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ... ఇటీవల కాలంలో ట్రాన్స్ జెండర్‌కు గౌరవం లేకుండా పోతుందని, ఎవరి మీద ఆధారపడకుండా భిక్షాటన చేస్తూ బతికేమమ్మల్ని చులకనగా చూస్తూ అవహేళన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ట్రాన్స్ జెండర్‌ల రక్షణ కొరకు చట్టాలు రూపొందించాలని, దీపుకు జరిగిన అన్యాయం పునరావృతం కాకుండా నిందితుడికి కఠిన శిక్షలు అమలు చేశారు. జీవితఖైదు లేదా ఉరిశిక్ష అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో లావణ్యామాలక్, సనమాలక్, రాజీ మాలక్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ నూతన లీగల్ అడ్వజర్‌కు సన్మానం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



బీఆర్ఎస్ పార్టీ లీగల్ అడ్వైజర్‌గా దుమ్ముగూడెం మండలానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు, అడ్వకేట్ కొత్త.మల్లేశ్వర రావును గుర్తించి పార్టీ లీగల్ అడ్వైజర్‌గా నియామకం చేసిన బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. లీగల్ అడ్వైసర్‌గా నియామకం పొందిన కొత్త.మల్లేశ్వర రావు ను బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం లక్ష్మీనగరంలో శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కన్వీనర్ కణితి రాముడు, కో.కన్వీనర్ ఎం.డీ.జానీ పాషా, పీఏసీఎస్ డైరెక్టర్ కాలువ పూర్ణయ్య, సోషల్ మీడియా అధ్యక్షులు దామెర్ల శ్రీనివాస్, యూత్ కన్వీనర్ లంక శివ, కో.కన్వీనర్ వాగె.కృష్ణ, లక్ష్మీనగరం గ్రామ అధ్యక్షులు ఆకుల.అనిల్, ఎస్సీ సెల్ నాయకులు జంగిటి రాము, పొడకలపల్లి శ్రీను, కాకర్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్స్ అక్రమ అరెస్టులు, పోలీస్ లాఠీచార్జిల పట్ల ఆగ్రహం

**-ఖండిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*
దుమ్ముగూడెం మండలం ములకపాడు సెంటర్ లో సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాదులో ఇంద్ర పార్క్ దగ్గర ఆశా వర్కర్స్ పై అక్రమ అరెస్టులు, పోలీస్ లాఠీచార్జి ఖండిస్తూ దుమ్ముగూడెం పార్టీ మండల కమిటీ ఆశా వర్కర్లకు పూర్తి మద్దతు, సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత పది సంవత్సరాల పాటు ఆనాటి ముఖ్యమంత్రి అనేక హామీ లు నెరవేరడం లేదని రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి ఎన్నికలకు ముందు నేను అధికారంలో వస్తే పిక్సిడ్ వేతనం 18 వేల రూపాయలు ఇస్తానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి వెంటనే అమలు చేయాలని, ఇంద్ర పార్క్ దగ్గర శాంతియుతంగా ధర్నా చేస్తున్న ఆశా వర్కర్లపై అతి దారుణంగా లాఠీచార్జి చేయడం సరికాదని ఖండిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఆశాల సమస్యల పట్ల నిర్లక్ష్య వ్యవహరిస్తుందని టిఆర్ఎస్ కంటే మా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మెరుగైన సౌకర్యాలు కల్పిస్తుందని ఆశాలకు వేతనాలు పెంచడంతోపాటు ఉద్యోగ భద్రత కల్పిస్తామని కాంగ్రెస్ తన ఎన్నికలు మేనిఫెస్టో లో పొందుపరిచిందని అన్నారు ఆశల ఓట్లతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి వాళ్ళకు మాత్రం నేటికీ 18 వేల రూపాయలు ఇవ్వకపోవడం సరికాదని విమర్శించారు. ఈ కార్యక్రమానికి మద్దతు తెలుపుతూ పాల్గొన్న సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ, మర్మం చంద్రయ్య, సిఐటియు మండల కన్వీనర్ కొర్స చిలకమ్మ, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కొమరం చంటి, పాల్గొన్న ఆశా వర్కర్లు పి శిరోమణి ,రమణ, ఉమ, సునీత, మీనాక్షి ,జానకి, కృష్ణవేణి, తులసి, రమాదేవి, విజయలక్ష్మి ,జ్యోతి, లక్ష్మి, చెల్లమ్మ ,మునేమ్మ ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ విద్యార్థులకు ఉపకరణాల పంపిణీ

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*
విద్యాశాఖ (సమగ్ర శిక్ష) మరియు అలింకో వారి ఆధ్వర్యంలో గత సంవత్సరం సెప్టెంబర్ నెలలో దివ్యాంగ చిన్నారులకు అసెస్మెంట్ క్యాంపు నిర్వహించగా జిల్లావ్యాప్తంగా అర్హులైన వారందరికీ వివిధ రకాల ఉపకరణాలు అలింకో ఆధ్వర్యంలో అందించారు. ఈ నెల 19వ తారీఖు కలెక్టర్ చేతుల మీద జిల్లా వ్యాప్తంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దుమ్ముగూడెం మండలంలో 18 మంది దివ్యాంగ చిన్నారులకు వివిధ రకాలైన ఉపకరణాలు రాగ వాటిని మండల విద్యా కేంద్రంలో దుమ్ముగూడెం మండల ఎమ్మార్వో అశోక్ కుమార్, ఎంఈఓ సున్నం సమ్మయ్య చేతుల మీదగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లల ఉపాధ్యాయులు కే రాగిణి, గద్దల సతీష్, ఉయికా బాబురావు, దివ్యాంగ చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కాలేజీ జీవితం ఒక మధుర జ్ఞాపకం...

**- ఘనంగా మైనింగ్ మూమెంట్స్-25**

**- ప్రిన్సిపాల్ డాక్టర్ జగన్మోహన్, సింగరేణి జీఎం(క్వాలిటీ) కనకయ్య**



**కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 25 – ప్రభాతవార్త:**

ప్రతీ విద్యార్థి జీవితంలో కాలేజీ రోజులు ఒక మధురమైన జ్ఞాపకాలని కొత్తగూడెం స్కూల్ ఆఫ్ మైన్స్ యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి జగన్మోహన్ రావు, సింగరేణి జిఎం (క్వాలిటీ) కన్నకయ్యలు అన్నారు. మంగళవారం కేఎస్ఎం కళాశాల మైనింగ్ విద్యార్థుల ఆధ్వర్యంలో "మైనింగ్ మూమెంట్స్ 25" పేరుతో ఫేర్వెల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సింగరేణి జిఎం (క్వాలిటీ) కన్నకయ్య, ప్రిన్సిపాల్ డాక్టర్ టి జగన్మోహన్ రావు హాజరై ప్రసంగించారు. ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు ఆటపాటలతో పాటు చదువుల్లో కూడా రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఇంజనీరింగ్ విద్యార్థి దశలో ఈ నాలుగేళ్ల విలువైన సమయాన్ని నేర్చుకునేందుకు ఉపయోగించుకోవాలని సూచించారు. ఇక్కడ నేర్చుకున్నవే భవిష్యత్తులో ఉద్యోగాలు చేసే సమయంలో పనికొస్తాయి అన్నారు. అనంతరం విద్యార్థులు తో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కళాశాలను వీడి వెళ్లిపోతున్నామని బాధలో కొందరు విద్యార్థులు కన్నీటి పర్యంతమయ్యారు. ఎక్కడికి వెళ్లినా... ఏ రంగంలో స్థిరపడినా... మళ్లీ అందరం కలుసుకోవాలని విద్యార్థులందరూ ప్రతినబూనారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రవి కిరణ్, డి.కోటయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల మంజూరీకి కృషి జరుగుతోంది

**- సంఘాలకు అతీతంగా అర్హులైన వారందరికీ న్యాయం చేస్తాం**

**- సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా**



**కొత్తగూడెం టౌన్, మార్చి 25 – ప్రభాతవార్త:**

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల మంజూరికి స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు కృషి చేస్తున్నారని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. ఇండ్లస్థలాలు మంజూరు చేయాలని కోరుతూ పాత కలెక్టరేట్ కార్యాలయం సమీపంలో జర్నలిస్టులు చేపట్టిన వంటా వార్పు నిరసన శిభిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్బంగా సాబీర్ పాషా మాట్లాడుతూ జర్నలిస్టుగా పనిచేసిన కూనంనేని వారి ఇబ్బందులేంటో తెలుసని గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించండం జరిగిందని గుర్తు చేశారు. సంఘాలకతీతంగా అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలం మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటామని, ఇప్పటికే స్థలాన్ని గుర్తించడం జరిగిందని తెలిపారు. స్థలాల కేటాయింపులో సాంకేతిక సమస్యలుంటే ప్రతినిధిబృందంగా కూనంనేని నేతృత్వంలో ప్రతినిధి రాష్ట్ర పెద్దలకు కలిసి పరిష్కరించుకుందామన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు దుర్గరాసి వెంకటేశ్వర్లు, వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, గెడ్డాడు నగేష్, మునిగడప వెంకటేశ్వర్లు, భూక్యా శ్రీనివాస్, పట్టణ నాయకులు మాచర్ల శ్రీనివాస్, కె ధర్మరాజు, యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, పి సత్యనారాయణాచారి, నేరెళ్ల శ్రీనివాస్, దుర్గ, సియాద్రి నాగేశ్వర్ రావు, అజీజ్, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులు చేస్తున్న వంట వార్పు ఉద్యమానికి సంపూర్ణ మద్దతు తెలిపిన వనమా

**కొత్తగూడెం, మార్చి 25 – ప్రభాతవార్త:**

బిఆర్ఎస్ ప్రభుత్వం గతంలోనే జరరిస్టులకు ఉచితంగా స్థలాన్ని మంజూరు చేసిందని, కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల న్యాయమైన కోరిక ఉచిత ఇంటి స్థలాలను వెంటనే కేటాయించాలని, మాజీ మంత్రి వనమావెంకటేశ్వరరావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు స్థలం కేటాయించుకుంటే జర్నలిస్టులతో కలిసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఉద్యమంలో భాగంగా మంగళవారం బస్టాండ్ సెంటర్లో జర్నలిస్టు వంట వార్పు కార్యక్రమనికి విచ్చేసి తన సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మీ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, మాజీ ఎంపీపీ బాదవత్ శాంతి, మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, మాజీ ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా,మాజీ కౌన్సిలర్ అంబుల వేణు, రుక్మాందర్ బండారి, వేముల ప్రసాద్, మాజీ కోఆప్షన్ సభ్యులు దూడల బుచ్చయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొత్వాల సత్యం, సత్యనారాయణ (సంపు), అడ్వకేట్ సాదిక్, నవతన్, నాగబాబు, నిజం,శివ, జానీ, కరాటే శీను, మునిలా, తూంపూరు ప్రసాద్, వినోద్, తొగర రాజశేఖర్, దూడల కిరణ్, సురేందర్, ఆవు నూరి చంద్రయ్య, పల్లెపు రాజు బొమ్మిడి రమాకాంత్, బుందుగల శ్రీధర్, కొయ్యాడ శీను, లచ్చిరం, కంచర్ల రామారావు మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.



## టీబీ నియంత్రణలో జిల్లాకు ద్వితీయ స్థానం

**- అభినందించిన కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**కొత్తగూడెం, మార్చి 25 – ప్రభాతవార్త:**



2024 సంవత్సరంలో టీబీ నియంత్రణలో రాష్ట్రంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ద్వితీయ స్థానంలో నిలవడంతో ప్రపంచ టీబీ నివారణ దినోత్సవం సందర్బంగా సోమవారం హైదరాబాద్లో నిర్వహించిన వరల్డ్ టీబి డే 2025 సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భాస్కర్‌నాయక్, జిల్లా టీబి నియంత్రణ అధికారి డాక్టర్ బాలాజీ నాయక్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ బృందం జిల్లా కలెక్టర్‌ను కలవడం జరిగినది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, జిల్లా టీవీ నియంత్రణ అధికారితో పాటు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందిని కలెక్టర్ అభినందిస్తూ టీబీ నియంత్రణకు కృషి చేస్తున్న సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందించడం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాల్లో ఇంకా టీబి ని నియంత్రణకు కృషి చేయాలని జిల్లాను టీబి రహిత భద్రాద్రిగా తీర్చిదిద్దాలని సిబ్బందిని ఆదేశించారు, డాక్టర్ పావని టీబి మెడికల్ ఆఫీసర్ భద్రాచలం, బి శంకర్, ఎం రాజు, ఎం ప్రసాద్ సీనియర్ టిబి ట్రీట్మెంట్ సూపర్వైజర్, డి సర్వన్,పద్మ, రవిచంద్ర, బి వెంకటేశ్వర్లు మొదలగు సిబ్బందులు గౌరవ కలెక్టర్ గారి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకోవడం జరిగింది.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## ఆకాశవాణిలో 37వ వార్షికోత్సవ వేడుకలు

**- శ్రోతలను సన్మానించిన ఆకాశవాణి అధికారులు**


**కొత్తగూడెం టౌన్, మార్చి 25 – ప్రభాతవార్త:**



ఆకాశవాణి కొత్తగూడెం కేంద్రం ఆవిర్భవించి 36 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం వార్షికోత్సవ వేడుకలు రేడియో స్టేషన్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. స్టేషన్ ప్రోగ్రాం హెడ్ బైరి శ్రీనివాసన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో శ్రోతలతో ఆత్మీయ సమ్మేళణం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి రేడియో వింటున్న శ్రోతలు కొత్తగూడెం ఆకాశవాణి కేంద్రానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా గత 36 సంవత్సరాలుగా ఆకాశవాణి కొత్తగూడెం కేంద్రం వినూత్నమైన కార్యక్రమాలను రూపొందించి శ్రోతలను అలరిస్తున్న తీరును ఈ సందర్భంగా ప్రశంసించారు. ఆకాశవాణి ఏర్పాటు నుండి రేడియో కార్యక్రమాలు వింటున్న శ్రోతలు వారి, వారి అభిప్రాయాలు, అనుభూతులను వేదిక మీద పంచుతున్నారు. అనంతరం ఆత్మీయ సమ్మేళనానికి విచ్చేసిన శ్రోతలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వహణ అధికారి కొలిపాక శంకరరావు, ఇంజనీర్ బాబు సింగ్, బొల్లవరపు ప్రసాద్, స్వామి, సిబ్బంది, రేడియో జాకీలు తదితరులు పాల్గొన్నారు.

## రికార్డు స్థాయిలో అత్యధిక బొగ్గు రవాణాను సాధించిన కొత్తగూడెం ఏరియా

**రుద్రంపూర్, మార్చి 25 – ప్రభాతవార్త:**



సింగరేణి కొత్తగూడెం ఏరియాలో సోమవారం ఒక్క రోజుకు గాను 68,056 టన్నుల బొగ్గు రవాణా చేసి ఈ ఆర్థిక సంవత్సరంలో సింగరేణి చరిత్రలోనే అత్యధికంగా బొగ్గు రవాణా చేయడం జరిగిందని ఏరియా జీఎం శాలెంరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో రైలు మార్గం ద్వారా 14 రేకుల బొగ్గు రవాణాను చేయడం జరిగింది. 10 రేకులు జే.వి.ఆర్.సి హెచ్.పి నుండి రవాణా చేయగా, మిగిలిన 04 రేకులు ఆర్.సి హెచ్.పి నుండి రవాణా చేయడం జరిగింది.ఈ ఆర్థిక సంవత్సరం ఉత్పత్తిలో భాగంగా జేవిఆర్‌ఓసి2 నుండి గత సంవత్సరం సాధించిన 110.68 లక్షల టన్నులను తేదీ.24.03.2025న అధిగమించి 110.95 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగింది.ఈ ఆర్థిక సంవత్సరంలో సింగరేణి మొత్తంలోనే కొత్తగూడెం ఏరియా గత సంవత్సరం సాధించిన 138 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి మరియు 152.85 లక్షల టన్నుల రవాణాను అధిగమించామని చెప్పారు. ఈ రికార్డును నెలకొల్పటంలో భాగస్తులైనటువంటి ఉద్యోగులకు, అధికారులకు, యూనియన్ ప్రతినిధులందరికీ ప్రత్యేక అభినందనలు తెలియజేయడం జరిగింది.ఇదేవిధంగా రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి, రవాణా సాధించి కొత్తగూడెం ఏరియా పురోగాభివృదికి తోడ్పడుతూ కంపెనీ పురోగాభివృద్ధిలో కొత్తగూడెం ఏరియా ప్రధాన భూమిక పోషించటానికి కృషిచేయాలని తెలియజేయడం జరిగింది.

# కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది...

**- అధికారంలోకి రావడం కోసమే 420 హామీలు**

**- విలేఖరుల సమావేశంలో మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు**



**పాల్వంచ టౌన్, మార్చి 25 - ప్రభాతవార్త:**

15 నెలల కాలంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని ఆగం చేసి దివాలా తీయించారని, ఎన్నికల అప్పుడు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు అన్నారు. పాత పాల్వంచలోని ఆయన స్వగృహంలో మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని, కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు పూర్తిగా అసంతృప్తితో ఉన్నారన్నారు. రైతు రుణమాఫీ ఒక బూటకం అని, రైతు బంధు రైతు బీమా పూర్తిగా ఫెయిల్ అయిందన్నారు. రాష్ట్రంలో పరిపాలన అస్తవ్యస్తంగా ఉందని, ఒకరికొకరు సుతి లేదని, కాంగ్రెస్ పాలన బీఆర్ఎస్ పాలనపై ప్రజలు భేరిజు వేసుకుంటున్నారని, ఎన్నికలప్పుడు ఇచ్చిన 6 గ్యారెంటీల అమలు ఎక్కడికి పోయింది? అని ప్రశ్నించారు. ఈ 6 గ్యారంటీలు అమలు చేసేదాకా బీఆర్ఎ9స్ పోరాటం చేస్తూనే ఉంటుందని, రేవంత్ రెడ్డి ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిగా వ్యవహరించడం లేదు.. ఒక వీధి రౌడీలా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా రైతులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని, రైతు ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయన్నారు. కాంగ్రెస్‌కు ఎందుకు ఓట్లు వేశాము అని ప్రజలు తిట్టుకుంటున్నారు. మదన పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేంద్రరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ కాపు సీతామాలక్ష్మి, పాల్వంచ పట్టణ అధ్యక్షులు మంతపురి రాజుగౌడ్, కోఆపరేటివ్ బ్యాంక్ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్, మండల అధ్యక్షులు పూసల విశ్వనాథం, మల్లెల శ్రీరామ్మూర్తి, సీనియర్ నాయకులు కనగాల బాలకృష్ణ, మల్లెల రవిచంద్ర, కొత్వాల సత్యం, దాసరి నాగేశ్వరరావు, కాల్వ ప్రకాష్, భూక్య చందునాయక్, సమ్మయ్య గౌడ్, పట్టణ మహిళా అధ్యక్షురాలు మంజుల, తెలంగాణ గిరి, నామా నవీన్, కుంపటి శివ, భూక్య విరన్న, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా పాఠశాలలో 5వ తరగతిలో ప్రవేశానికి ఎంపికలు

**- నేటి నుంచి క్రీడా పాఠశాల ఫైనల్ ఎంపికలు**

**- బాలికలకు కాచనపల్లిలో, బాలురకు కిన్నెరసాని స్పోర్ట్స్ స్కూల్‌లో సెలక్షన్స్**



**పాల్వంచ రూరల్, మార్చి 25 - ప్రభాతవార్త:**

భద్రాచలం ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి రాహుల్, డిప్యూటీ డైరెక్టర్ మణెమ్మ ఆదేశానుసారం జిల్లాలోని క్రీడా పాఠశాలలకు 2025-26 విద్యా సంవత్సరానికి ఐదవ తరగతి ప్రవేశాల కోసం ఐ టి డి ఏ భద్రాచలం పరిధిలోని ఫైనల్ ఎంపికలను బుధవారం నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. బాలురకు క్రీడా పాఠశాల కిన్నెరసానిలో జరుగుతాయని, అదేవిధంగా గురువారంనాడు బాలికలకు క్రీడా పాఠశాల కాచనపల్లిలో ఎంపికలు జరుగుతాయని ఐటిడిఎ భద్రాచలం క్రీడల అధికారి బొల్లి గోపాలరావు అన్నారు. ఈ ఫైనల్ ఎంపికలకు ఎంపిక కాబడిన విద్యార్థులు అందరు కూడా మరియు ఇంకా ఎవరైనా విద్యార్థులు ఉన్నట్లయితే వారు కూడా డైరెక్టుగా ఫైనల్ ఎంపికలలో పైన తెలుపబడిన బాలురకు క్రీడా పాఠశాల కిన్నెరసానిలో, బాలికలకు క్రీడా పాఠశాల కాచనపల్లి లో ఫైనల్ ఎంపికలలో పాల్గొనవచ్చునని అన్నారు.

# నాగారం ప్రాథమిక పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవం

**పాల్వంచ రూరల్, మార్చి 25 - ప్రభాతవార్త:**




పాల్వంచ మండలంలోని ఎంపీపీ ఎస్ నాగారం ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు.. నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ బానోతు శ్రీనివాసరావు అధ్యక్షత వహించి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీరామ్మూర్తి ముఖ్యఅతిథిగా హాజరై చిన్నారులు బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో యాన్యువల్ సెలబ్రేషన్ చేసుకోవటం చాలా సంతోషంగా ఉన్నదని చిన్నారులు కూడా పాటిస్పేట్ చేసి ఆటపాటలతో అలరించడం చాలా ఆనందదాయకంగా ఉన్నదని అన్నారు అన్ని రంగాల్లో విద్యార్థులు రాణించాలని కోరారు ..ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డి వెంకటేశ్వర్లు, రవి, యుటిఎఫ్ మండల బాధ్యులు పాషా, నాగారం హై స్కూల్ ఉపాధ్యాయులు రాంబాబు, హరి, సుధాకర్, యుపిఎస్ తోగూడెం ప్రధానోపాధ్యాయులు డి సురేష్, గ్రామ పెద్దలు పాపారావు, చంచలపు శ్రీనివాసరావు, కాటూరు వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, చౌగాని పాపారావు, మాజీ ఉపసర్పంచ్ చౌగాని నాగేశ్వరావు పాఠశాల ఉపాధ్యాయులు రాజులు, పద్మావతి, స్వాతి తదితరులు పాల్గొన్నారు..

# రైతు సేవకుడు నల్లమలకు శుభాకాంక్షలు తెలిపిన కొత్వాల

**పాల్వంచ టౌన్, మార్చి 25 - ప్రభాతవార్త:**



రైతు సేవకుడు, జాతీయస్థాయిలో రైతు పోరాటాల్లో ప్రత్యక్షంగా పాల్గొంటూ, రైతులకు అండగా నిలుస్తూ రైతాంగానికి సేవలు అందిస్తున్న ప్రముఖ రైతు, సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు నల్లమల వేంకటేశ్వరరావుకు ఉగాది పురస్కారంతో సత్కరించడంపై రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు ప్రత్యేక అభినందనలు శుభాకాంక్షలు తెలియచేశారు.

# అంగన్‌వాడీ కేంద్రంలో బేటీ జన్మోత్సవ్

**కొత్తగూడెం టౌన్, మార్చి 25 - ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనీనా సూచనల మేరకు కొతగూడెం కూలి లైన్ 6వ అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం బాలికా జన్మోత్సవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అవగాహన కార్యక్రమం, బేటీ జన్మోత్సవ్ (బాలికా శిశు జనన వేడుక) జరిగింది. ఈ కార్యక్రమంలో బాలికా శిశువు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. బాలికల జన్మత్సవ వేడుకలు జరుపుకోవడం లక్ష్యంగా పెట్టుకుందని, వేడుకలో భాగంగా నవజాత బాలికల తల్లులను సాధారంగా సత్కరించారు. ఒక్కొక్కరికి ఫ్రాక్, స్వీట్లు అందించారు. అంగన్వాడీ కేంద్రంలో ఒక మునగ మొక్కను నాటారు. ఇది బాలికల వృద్ధి, అభివృద్ధి శ్రేయస్సుకు చిహ్నంగా నిలిచింది అని అన్నారు.




# వెంకటేశ్వరస్వామి వార్షిక కల్యాణోత్సవం

**- పూజల్లో పాల్గొన్న కొత్వాల**

**పాల్వంచ టౌన్, మార్చి 25 - ప్రభాతవార్త:**



పాల్వంచ శ్రీనివాస కాలనీ శ్రీనివాసగిరి శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో (గుట్ట) శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వార్షిక కల్యాణ మహోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. గుట్టక్రింద ఉన్న దేవాలయంలో రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, పూజలు చేశారు. దేవస్థానం నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... శ్రీనివాసగిరి (గుట్ట) దేవాలయం తెలంగాణా తిరుమలగా కీర్తించబడే విధంగా పేరొందన్నారు. ప్రతి సంవత్సరం వెంకటేశ్వరస్వామి కల్యాణాన్ని తిలకించే భక్తులు విపరీతంగా పెరుగుతున్నారన్నారు. వేలాది మంది భక్తులకు అన్ని సౌకర్యాలు కలిగిస్తున్న నిర్వాహకులకు కొత్వాల అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కొత్వాల తోపాటు మాజీ జెడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, ప్రముఖ కాంట్రాక్టర్ కొత్తా (మెక్) వెంకటేశ్వర్లు, సొసైటీ డైరెక్టర్లు కనగాల నారాయణ, యర్రంశెట్టి మధు సుదనరావు, జరబన సీతారాంబాబు, కాంగ్రెస్ నాయకులు ఎస్వీఆర్కే ఆచార్యులు, పైడిపల్లి మహేష్, గంధం నర్సింహారావు, ఉండేటి శాంతివర్ధన్, పులి సత్యనారాయణ, అజిత్, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ఆదివాసీ గ్రామంలోని ఇళ్ళలో ఫోకల్ స్ప్రేయింగ్

**చంద్రుగొండ ప్రభాతవార్త:**



మండల పరిధిలోని మద్దుకూరు గ్రామ శివారు అటవీ ప్రాంతంలో ఉన్న మంగళబోడు గ్రామంలోని ఇళ్ళకు మంగళవారం జిల్లా మలేరియా అసిస్టెంట్ అధికారి కుమారస్వామి ఆధ్వర్యంలో దోమల నివారణకు ఫోకల్ స్ప్రేయింగ్ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆదివాసీల గ్రామంలో దోమల లార్వా నివారణ కొరకు ప్రతి ఇంటి లోపల వెలుపల 5 శాతం ఏసిఎమ్ ఫోకల్ స్ప్రేయింగ్ చేయడం జరిగిందన్నారు దీని ద్వారా 40 రోజుల వరకు దోమలు ఇళ్లల్లో, ఆరుబయట సంచరించవన్నారు. అలాగే గ్రామస్తులు కూడా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా దోమలు వృద్ధి చెందవన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ సూపర్వైజర్ ప్రకాష్ రావు, హెల్త్ అసిస్టెంట్ రామదాస్, విజయ కుమారి, శంకర్, వైద్య సిబ్బంది, పాల్గొన్నారు.

# సర్కిల్ పరిధిలో నూతనంగా 149 కెపాసిటర్ బ్యాంకులు ఏర్పాటు

**- కొత్తగూడెం ఎస్ఈ మహేందర్**

లక్ష్మీదేవిపల్లి, మార్చి 25 - ప్రభాతవార్త:

వినియోగదారులకు మరింత మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించే లక్ష్యంగా భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ పరిధిలో కెపాసిటర్ బ్యాంకులు 149 పెట్టినట్లు సూపెరింటెండింగ్ ఇంజనీర్ జి.మహెందర్ తెలిపారు. ఇప్పటివరకు లైన్‌లలో కెపాసిటర్ బ్యాంకులు 65 పెట్టినట్లు వివరించారు. వోల్టేజ్‌లో హెచ్చు తగ్గులు లేకుండా ఎంతగానో కెపాసిటర్ బ్యాంకులు ఉపయోగపడుతాయని అన్నారు. కెపాసిటర్ బ్యాంకులు పెట్టడం వలన సబ్‌స్టేషన్, లైన్లలో విద్యుత్ సరఫరాలో ఓవర్ లోడ్ కాకుండా నియంత్రిస్తున్నదన్నారు. సబ్‌స్టేషన్లలో 1 ఎంవీఏఆర్, 2 ఎంవీఏఆర్ కెపాసిటర్లు పెడుతున్నామని, అలాగే 11 కెవి లైన్లలో 600 కేవీఏఆర్ కెపాసిటర్లు అమర్చడం వలన పవర్ ఫ్యాక్టర్ మెరుగు పడుతుందని అన్నారు. వ్యవసాయ పంపుసెట్లకు, పారిశ్రామిక ఫీడర్లకు లోవోల్టేజ్ వలన మోటార్లు కాలిపోకుండా ఉండేందుకు కెపాసిటర్ బ్యాంకులు దోహద పడుతాయన్నారు. విద్యుత్ సరఫరా వ్యవస్థలో రీయాక్టివ్ పవర్ కాంపన్సేషన్ ద్వారా పవర్ ఫ్యాక్టర్ ఘననీయంగా మెరుగు పరచడానికి కెపాసిటర్ బ్యాంకులు దోహద పడుతున్నాయని అన్నారు. టెక్నికల్ నష్టాలు ఘననీయంగా తగ్గుతాయని, పరికరాల మన్నిక కూడా చాల కాలం పెరుగుతుందని అన్నారు. పారిశ్రామిక వినియోగదారులకు కెపాసిటర్లు పెట్టుకోవడానికి ప్రోత్సహిస్తున్నామని అన్నారు. వీటివలన ట్రాన్స్‌ఫార్మర్లపై లోడ్ భారం తగ్గి మోటార్లు కాలిపోకుండా మన్నిక పెరుగుతుందని తెలిపారు. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించే కంకణ బద్ధులై పనిచేస్తున్నామని స్పష్టం చేశారు.

# ఉపాధి హామీ పనులను పరిశీలించిన డీపీఓ చంద్రమోళి

**- ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు మునగ సాగు చేయండి**

**- ఎండ దెబ్బ తగలకుండా ఉపాధి హామీ కూలీలు తగు జాగ్రత్తలు పాటించండి**

చంద్రుగొండ ప్రభాతవార్త:



ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు మునగసాగు పై దృష్టి సారించి అధిక లాభాలు పొందాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పంచాయతీ అధికారి చంద్రమోళి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని తుంగారం గ్రామపంచాయతీలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. పనికి వచ్చిన ఉపాధి కూలీల రిజిష్టర్ ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఉపాధి హామీ పథకం ద్వారా నిర్వహిస్తున్న ట్రెంచ్ పనులు పగడ్బందీగా నిర్వహించాలన్నారు. అలాగే రైతులు ఉపాధి హామీ పథకం ద్వారా తమ పంట పొలాల్లో మునగ సాగు చేసుకుని అధిక దిగుబడులు పొందాలన్నారు. మునగ సాగుకు కావాల్సిన పెట్టుబడి పూర్తిగా ఉపాధి హామీ పథకం ద్వారా పొందవచ్చు అన్నారు. దీని ద్వారా రైతులు పెట్టుబడి భారం లేకుండా అధిక లాభాలు పొందవచ్చు అన్నారు. ఎండలు తీవ్రత అధికంగా ఉండటంతో ఉపాధి హామీ కూలీలు తగు జాగ్రత్తలు పాటిస్తూ ఉపాధి పనులు నిర్వహించాలన్నారు. ఉపాధి కూలీలు తప్పనిసరిగా మంచినీటిని దగ్గర ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ఎండి ఖాన్, గ్రామపంచాయతీ కార్యదర్శి కిరణ్, టెక్నికల్ అసిస్టెంట్ రాము, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు అవసరమైన సర్టిఫికెట్లను వెంటనే అందిస్తాం



మధిరరూరల్, మార్చి 25, ప్రభాతవార్త:

విద్యార్థులకు అవసరం ఏ సర్టిఫికెట్లనైనా వెంటనే అందజేస్తామని తహసీల్దార్ రాంబాబు పేర్కొన్నారు. మండల పరిధిలోని రాయపట్నం ఎంపీయూపీఎస్ పాఠశాలలో మంగళవారం డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్ల వితరణ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. పాఠశాలలో 19మంది విద్యార్థులకు ఆధార్‌కార్డులు లేవని వారు ఆధార్‌సెంటర్‌కు వెళ్తే డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్లు ఉంటేనే ఆధార్‌కార్డు వస్తుందని తెలిపారు. పాఠశాలలో ఎస్‌జీటీగా పనిచేసే జల్లా విశ్వనాథం సహ ఉపాధ్యాయులు మహేంద్రకుమార్, రాజకుమారి, జనార్థన్‌రెడ్డిల సహకారంతో డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్స్ ప్రాసెస్ పూర్తిచేసి తహసీల్దార్, ఎంపీడీవోల సహకారంతో 19మంది విద్యార్థులకు సంబంధించిన డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్లను వారి తల్లిదండ్రులకు అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రాంబాబు, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంఈవో వై.ప్రభాకర్‌లను విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ భానుప్రక్రాష్, ఉపాధ్యాయులు అజయ్‌కుమార్, విజయ, అర్జున్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రామచంద్ర కాలేజీలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




లక్ష్మీదేవిపల్లి, మార్చి 25 - ప్రభాతవార్త:

రామచంద్ర ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ కొత్తగూడెంలో బి. కామ్ 1972-75 సంవత్సరములో చదివిన పూర్వ విద్యార్థుల అపూర్వ చారిత్రిక సమ్మేళనము 50 సంవత్సరాల తదుపరి పట్టణంలోని పి .ఆర్ .ఫంక్షన్ హాలులో మంగళవారం జరిగినది. అనంతరము అప్పటి లెక్చరర్స్ కృష్ణయ్య, శంకర్ రావులకు సన్మానము చేసారు ఈ ఆత్మీయ సమ్మేళనంలో చంద్రశేఖర్రావు, ప్రసన్నకుమార్, రాఘవరావు, అక్బర్, సాంబశివరావు, ప్రభాకర్ రావు, సత్యనారాయణ, రామస్వామి, మహేష్, శ్రీనివాస్, సాంబశివగుప్త, రోశయ్య, రాజేంద్రప్రసాద్, రవీంద్రకుమార్, నాగేంద్రకుమార్, చంద్రశేఖర్, గుమ్మడి వెంకటేశ్వరరావు, శంకర్, లక్ష్మీనారాయణ, శంకర్రావు, కోటేశ్వరరావు, దేవదత్తం నిరంజన్ కుమార్, పాల్రాజ్, రాము, సంక్రాంతి, ప్రసాద్, గుహాగ్రజ పాల్గొన్నారు. యాభై సంవత్సరాల క్రితం జరిగిన విషయాలను నెమరు వేసుకున్నారు. స్వర్గస్తులైన వారందరిని స్మరించుకొని నివాళులు అర్పించారు. అప్పటి ప్రిన్సిపాల్ రఘురామారావు, అప్పటి లెక్చరర్స్ శాస్త్రీ, కామర్స్ సుఖఃదేవ్ ఆర్య, నెలబాలుడు, హిందీ సుబ్రహ్మణ్య శాస్త్రీ, కమలమ్మాళ్ తెలుగు మాధవరావు మురళీమోహన్ ఇంగ్లిష్‌లకు ఇరవై మంది తోటి విద్యార్థులకు నివాళులు అర్పించారు.




# ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో పేద ముస్లింలకు రంజాన్ తోఫాల పంపిణీ

బోనకల్, ప్రభాతవార్త:



బోనకల్ మండల కేంద్రం నందు కొత్త మసీదులో ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా 400 మంది పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ సందర్భంగా తోఫా(పండుగ సామాగ్రి)పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సెంట్రల్ కమిటీ అధ్యక్షులు మోలానా షేక్ ముజాహిద్ మాట్లాడుతూ ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని ,ప్రభుత్వం కూడా ముస్లింల సంక్షేమం పట్ల, అభివృద్ధి పట్ల ప్రత్యేక దృష్టి సారించి బడ్జెట్ కేటాయించాలని కోరారు. ముస్లింలకు రాజీవ్ వికాస్ రుణాలలో ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముస్లింలకు రిజర్వేషన్ నాలుగు శాతం నుండి 12 శాతానికి పెంచాలని, ముస్లింలకు సబ్ ప్లాన్ ప్రకటించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు . ఈ సందర్భంగా మండల అధ్యక్షులు షేక్ మహబూబ్ పాషా మాట్లాడుతూ ఈనెల 28వ తారీకు శుక్రవారం సాయంత్రం మండల కేంద్రం నందు రైతు వేదికలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్నామని, ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమానికి గౌరవ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క గారిని ఆహ్వానిస్తున్నామని తెలిపారు.అన్ని గ్రామాల ముస్లిం సోదరులు , మండల అధికారులు అన్ని పార్టీల మండల ప్రతినిధులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.సెంట్రల్ కమిటీ ప్రధాన కార్యదర్శి గౌసుద్దీన్ మాట్లాడుతూ ముస్లిం ఐక్య సంఘం యొక్క లక్ష్యాలను, ఆశయాలను వివరించారు .ఈ కార్యక్రమంలో ముస్లిం ఐక్య సంఘం గౌరవ సభ్యులు జానీ పాషా, సెంట్రల్ కమిటీ సభ్యులు జానీమియా ,మండల ప్రధాన కార్యదర్శి చాంద్ పాషా, ఉపాధ్యక్షులు షాజహాన్, బోనకల్ మజీద్ కమిటీ అధ్యక్షుడు మీరా సాహెబ్ ,కమిటీ సభ్యులు రఫీ,దస్తగిరి ,బాబు, రంజాన్, షరీఫ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా అనేకమంది ముస్లిం సోదర, సోదరీమణులు పాల్గొని తోఫా ను అందుకున్నారు.

# ఆశవర్కర్ల అరెస్టుకు నిరసనగా ధర్నా

మధిరరూరల్, మార్చి 25, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలోని ఆశవర్కర్లు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సోమవారం హైదరాబాద్ లోని మెడికల్ అండ్ హెల్త్ కమిషనరేట్ ఎదుట ధర్నాకు వెళ్తుండగా పోలీసులు అడ్డుకొని అరెస్టు చేయటాన్ని సీఐటీయూ మండల కన్వీనర్ పడకంటి మురళీ, వ్యవసాయ, రైతుసంఘాల జిల్లా నాయకులు తేలప్రోలు రాధాకృష్ణ, పాపినేని రాంనర్సయ్యలు ఖండించారు. మంగళవారం మధిరలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట ఆయా సంఘాల ఆధ్వర్యంలో ఆశకార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ సమావేశాల సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలు, కార్మిక హక్కులను గుర్తుచేస్తూ ఆశా, అంగన్‌వాడీ టీచర్లు, మధ్యాహ్నభోజన కార్మికులు, సంఘటిత కార్మికులు శాంతియుతంగా నిరసన చేసేందుకు ప్రయత్నిస్తే గత వారంరోజులుగా వీరిపై అనేక ఆంక్షలు, నిర్బంధాలు విధిస్తున్నారని, కార్మిక సంఘం నాయకులు, వామపక్ష నాయకుల ఫోన్ల నెంబర్స్ లోకేషన్స్ ద్వారా ఇంటి వద్దకు వెళ్లి రాత్రి సమయాల్లో హౌస్ అరెస్టు చేయటం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను అమలుచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతుల పాలిట వరం.. కల్లూరు గూడెంలో పామాయిల్ ఫ్యాక్టరీ

**-కాలుష్య రహిత ఫ్యాక్టరీ ఏర్పాటు**
**-అధునాతన టెక్నాలజీతో ఫ్యాక్టరీనిర్మాణం**
**-రైతులు సమావేశంలోడాక్టర్ మట్టా**

**సత్తుపల్లి, మార్చి 25, ప్రభాతవార్త :**

సత్తుపల్లి నియోజకవర్గంలోని ఏంసూరు మండలం కల్లూరు గూడెం గ్రామంలో అధునాతన టెక్నాలజీతో నూతనంగా నిర్మిస్తున్న పామాయిల్ ఫ్యాక్టరీ ఈ ప్రాంత రైతాంగానికి వరం కానుంది అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ అన్నారు. 42 ఎకరాల విస్తీర్ణంలో కల్లూరు గూడెంలో నూతనంగా నిర్మించు తలపెట్టిన ఫ్యాక్టరీ ప్రదేశంలో మంగళవారం నియోజకవర్గంలోని మండలాల రైతాంగం ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ మట్టా దయానంద్ హాజరై పై విధంగా అన్నారు. వ్యవసాయ పంటలన్నిటిలో లాభదాయక పంటైన పామాయిల్ పంటపై రైతాంగం మక్కువ చూపుతున్నారని పండించిన పంటను ఫ్యాక్టరీకి తరలించడానికి ప్రస్తుతం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అప్పారావుపేట అశ్వరావుపేట లో ఉన్న ఫ్యాక్టరీలకి తరలించటం రవాణా దూరం అవుతున్న దృష్ట్యా ఈ ప్రాంతంలో పంట పండించుతున్న రైతాంగానికి వారికి అందుబాటులో ఉండాలని ఉద్దేశంతో రాష్ట్ర





వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పట్టుదలతో ఈ ఫ్యాక్టరీని ఇక్కడ నిర్మించడానికి మంజూరు చేయించారని డాక్టర్ మట్ట దయానందు అన్నారు. ఈ ఫ్యాక్టరీని మిగతా జిల్లాల వారు నిర్మించుకుందామని ఎంతో ప్రయత్నం చేసినప్పటికీ మంత్రి తుమ్మల నాగేశ్వరావు చొరవ కృషి ఫలితంగా దీన్ని ఈ ప్రాంతంలోనే నిర్మించాలని ఉద్దేశంతో ఈనెల 30వ తారీఖున భూమి పూజ చేయడానికి ఆయిల్ పెడ్ అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు అని అన్నారు. ఈ ప్రాంతంలో పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మిస్తే కాలుష్యం తో పాటు ఫ్యాక్టరీ నుంచి వెలువడే మడ్డి పిప్పు కలుషిత మై వివిధ రకాల వ్యాధులు సంక్రమిస్తాయి అనే అపోహలు చేసే వారి మాటలను నమ్మొద్దని ఈ ఫ్యాక్టరీ వాళ్ళ ఈ పంట పండించే రైతాంగానికి ఈ ప్రాంత నిరుద్యోగులైన యువకులకు ఎంతో మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఈ సందర్భంగా డాక్టర్ మట్టా దయానంద్ గుర్తు చేశారు. ఈ ఫ్యాక్టరీ నూతన సంవత్సరం ఉగాది రోజున భూమి పూజ చేయటానికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు పట్టుదల కృషితో ఉన్నారని ఆరోజు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్ట ం ా గ ్ వ ం ౦ ు దయానంద తో జిల్లా వ ం ౦ ( త ్ ం ల ్ ై స ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎంపీ ఆర్ రఘురామరెడ్డి దీంతోపాటు ప్రముఖులు హాజరవుతున్నారని డాక్టర్ మట్టా దయానందు వివరించారు. కల్లూరు గూడెం లో నూతనంగా నిర్మించే ఫ్యాక్టరీ అధునాతన టెక్నాలజీ వర్టికల్ స్టెరిలైజర్ తో చేపట్టే ఈ ఫ్యాక్టరీలో ఏ విధమైనటువంటి కాలుష్యం ఉండదని జిల్లా ఆయిల్ పేడ్ మేనేజర్ నాగబాబు వివరించారు. ఈ ఫ్యాక్టరీ ముందుగా గంటకు 15 టన్నులు కెపాసిటీతో ప్రారంభమై క్రమేపి గంటకు 30 టన్నుల నుంచి 60 టన్నుల వరకు పెంచే ఆలోచనలో ఉన్నామని ఆయన అన్నారు. పి సి బి అనుమతులు లోబడే నిర్మించే ఈ ఫ్యాక్టరీ వల్ల ఎలాంటి కాలుష్యం ఉండదని తాము అశ్వరావుపేట అప్పారావుపేట ఫ్యాక్టరీల్లో పనిచేస్తున్న అక్కడ ఎలాంటి కాలుష్యం అనేది లేదని ఈ సందర్భంగా నాగబాబు గుర్తు చేశారు. ఈ సమావేశంలో సత్తుపల్లి కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు దోమ ఆనంద్ బాబు భాగం నీరజ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బండి గురునాథరెడ్డి రాచూరి గంగరాజు వెల్ది జగన్మోహన్రావు తోట సుజలా రాణి సోమిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి చల్లగుండ్ల నరసింహారావు గాదె చెన్నారావు పలు మండలాల నుంచి హాజరైన రైతులు పాల్గొన్నారు.

# శ్రీరామనవమికి భద్రాచలం వచ్చే ప్రయాణికులు ఎటువంటి ఇబ్బందులు తలెత్తవద్దు

**-కావాల్సినన్ని బస్సులను అందుబాటులో ఉంచాలి**
**-ఆర్టీసీ కరీంనగర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కుష్రోషాఖాన్**

**భద్రాచలం, ప్రభాతవర్త :**




శ్రీరామనవమికి భద్రాచలం వచ్చే ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర రవాణా సంస్థ కరీంనగర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కుష్రో షా ఖాన్ అన్నారు. మంగళవారం భద్రాచలం డిపో మేనేజర్ తిరుపతి అధ్యక్షతన ఖమ్మం రీజినల్ మేనేజర్ సరిరామ్, డిప్యూటీ రీజినల్ మేనేజర్ మల్లయ్యల ఆధ్వర్యంలో శ్రీరామనవమి సమీక్షా సమావేశం భద్రాచలంలో జరిగింది. ఈ సందర్భంగా కుష్రోషాఖాన్ మాట్లాడుతూ .. శ్రీరామనవమికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా బస్సులు ఏర్పాటు చేయాలని, కళ్యాణానికి వచ్చిన ప్రతి భక్తుడిని తిరిగి వారి గమ్యస్థానాలకి క్షేమంగా చేర్చాలని, అందుకు ప్రతి ఒక్క ఆర్టీసీ ఉద్యోగి కంకణం కట్టుకొని పనిచేయాలని, ప్రయాణికుల నుండి మంచి పేరు సంపాదించాలని అన్నారు. రీజినల్ మేనేజర్ సరి రామ్ మాట్లాడుతూ .. భద్రాచలం నుంచి పర్ణశాలకు పర్ణశాల నుండి భద్రాచలం అధిక సంఖ్యలో బస్సులు నడపాలని, అలాగే తెలంగాణ ప్రాంతంలోని అన్ని రూట్లో ప్రయాణికులు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా బస్సులు ఏర్పాటు చేయాలని, ఖమ్మం రీజినల్ డిపో మేనేజర్స్ లందరికీ సూచించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం, కొత్తగూడెం జిల్లాలోని అన్ని డిపో మేనేజర్లు పాల్గొనగా, ఆంధ్ర ప్రాంతం నుండి వివిధ డిపోల మేనేజర్లు పాల్గొన్నారు.

# ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీని ఏర్పాటుచేయాలి

**- అసెంబ్లీలో పినపాక ఎమ్మెల్యే పాయం**

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి25 ః**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అనేక ఖనిజ సంపద ఉందని, నవభారత్, బీటీపీఎస్, ఐటీసీ బీపీఎల్, హెచ్‌డబ్ల్యూపీఎం, సింగరేణి కోల్‌మైన్స్ వంటి పరిశ్రమలు ఉన్నాయని, జిల్లాలో ఎర్త్‌సైన్సెస్ యూనివర్సిటీ ఏర్పాటుకు రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూడాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అసెంబ్లీలో ప్రస్తావించినట్లు, రాష్ట్రప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు మంగళవారం తెలిపారు. పినపాక నియోజకవర్గంలో కొత్తమండలాల్లో పరిపాలనా సమస్యలున్నాయని, సమీకృత రెవెన్యూ కార్యాలయాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, కొత్తగా రెండు జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేయాలని, జిల్లా కేంద్రానికి కొత్తమండలాలకు రహదారి సౌకర్యం ఏర్పాటు, డబుల్ బీటీరోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరుచేయాలనే తదితర డిమాండ్లను ఎమ్మెల్యే పాయం అసెంబ్లీలో ప్రస్తావించగా ప్రభుత్వం త్వరలోనే చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు.

# భద్రాద్రి దేవస్థాన అభివృద్ధి ఆనందదాయకం

**-నష్టపరిహారం షాపు యజమానులకు అయితే మా పరిస్థితి ఏంటి ?**
**-వ్యాపారం, వసతి కోల్పోతున్నాం.. మాకు న్యాయం చేయండి**
**-ఆర్డీవోకు రామాలయ వర్తకసంఘం వినతి**

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం యొక్క మాఢవీధుల అభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికేంద్రీకరించి నిధులు విడుదల చేయడం ఆనందదాయకమని, ఈ తరుణంలో పరిసర ప్రాంతంలోని షాపులు తీసివేయాల్సిందిగా ఆదేశాలు ఇచ్చారని, ఆ షాపులలో వ్యాపారం నిర్వహిస్తూ జీవనం సాగిస్తూ అక్కడే అద్దెలకు నివాసం ఉంటున్నామని రామాలయ వర్తకసంఘం సభ్యులు వాపోయారు. మంగళవారం ఆర్డీవోకు దామోదర్‌రావుకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా



వరక్తసంఘం సభ్యులు మాట్లాడుతూ .. అనేక యేండ్లుగా రామాలయం చుట్టుపక్కల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, ఇప్పుడు ఖాళీ చేయమంటున్నారని, నష్టపరిహారం షాపు యజమానులకు ఇవ్వనున్నారని, కానీ వ్యాపారం, వసతిని కోల్పోయేది మేము అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కావున జిల్లా కలెక్టర్ మా యందు దయ చూపి ఇండ్లను కేటాయించాలని, వ్యాపారం చేసుకునేందుకు ప్రత్యేక కాంప్లెక్స్‌ను నిర్మించి ఇవ్వాలని కోరారు. అనేక యేండ్లుగా వ్యాపారం చేసుకుంటూ షాపులకు మరమ్మత్తులు చేయించడానికి మా కష్టార్జితం వెచ్చిచ్చామని, కావున యజమానుల నుంచి మేము వెచ్చించిన డబ్బులు ఇప్పించాలని అధికార యంత్రాంగాన్ని వేడుకుంటున్నామని తెలియజేశారు. వినతిపత్రం సమర్పించిన వారిలో సంఘ అధ్యక్షుడు చెంచు సుబ్బారావు, కటారి రామకృష్ణ, దానకోడా రాము, ఆర్.రాగోత్తమ, గుడాల అశోక్‌కుమార్, మారెమల్ల చిన్న, రాజమేంద్రి సురేష్, సత్తి రామకృష్ణ తదితరులు ఉన్నారు.

# క్రీడా పాఠశాలలో ప్రవేశాల కొరకు ధరఖాస్తుల ఆహ్వానం

**-భద్రాచలం ఐటిడిప పీవో బీ.రాహుల్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**



2025 -26 విద్యా సంవత్సరం క్రీడా పాఠశాలలలో ఐదవ తరగతి ప్రవేశాల కొరకు ఐటిడిప భద్రాచలం పరిధిలోని ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గల గిరిజన విద్యార్థిని,విద్యార్థులకు ఫైనల్ ఎంపికలు ఈనెల 26 నాడు బాలురకు క్రీడా పాఠశాల కిన్నెరసాని నందు,27 నాడు బాలికలకు క్రీడా పాఠశాల కాచనపల్లి యందు ఎంపికలు జరుగునని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫైనల్ ఎంపికలకు ఎంపిక కాబడిన విద్యార్థులు అందరు కూడా ఇంకా ఎవరైనా విద్యార్థులు ఉన్నట్లయితే కూడా డైరెక్టుగా ఫైనల్ ఎంపికలలో పైన తెలుపబడిన బాలురకు క్రీడా పాఠశాల కిన్నెరసానిలో మరియు బాలికలకు క్రీడా పాఠశాల కాచనపల్లిలో ఫైనల్ ఎంపికలలో పాల్గొనవచ్చునని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు గమనించి మీ యొక్క విద్యార్థులను 26.03.2025 ఉదయం బాలురు కిన్నెరసాని 8:30 గంటలకు రిపోర్టు చేయగలరని,బాలికలు కాచనపల్లి క్రీడాపాఠశాలలో రిపోర్ట్ చేయగలరని ఆయన అన్నారు. ఎంపికల కొరకు విద్యార్థులు స్టడీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు జిరాక్స్, పాస్ ఫొటోస్ 02, టీ షర్ట్ షర్ట్ వెంట తీసుకొని రావాలని,డివిజనల్ స్థాయిలో బాలురు 296 బాలికలు,269 మొత్తం 565 మంది విద్యార్థులు ఉన్నారని, విద్యార్థినీ విద్యార్థులు 1:2 రేషియో ఫైనల్ ఎంపికలో పాల్గొంటారని, ఈ విద్యార్థిని, విద్యార్థులను 9 రకాల బ్యాటరీ టెస్ట్ ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు లోడిగా రామారావు,కురుసం వెంకటేశ్వర్లు,హెచ్.ఎం క్రీడా పాఠశాల కాచనపల్లి ఏఎస్‌వో వెంకటనారాయణ,పిడి బాలసుబ్రమణ్యం వార్డెన్ శంకర్ మరియు కోచెస్ పాల్గొంటారని ఆయన అన్నారు.

# హాస్టల్స్‌ని వరుస తనిఖీలు చేస్తున్న జడ్జి శివ నాయక్

**సారపాక, ప్రభాతవార్త :**



ఇటీవల పలు పలు హాస్టల్స్‌లను,వృద్దాశ్రమం, అనాధాశ్రమంలను జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ ఆఫ్ మేజిస్ట్రేట్ భద్రాచలం న్యాయమూర్తి శివనాయక్ తనిఖీలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం బూర్గంపహాడ్ మండలం సారపాకలోని తాళ్ల గుమ్మూరు గ్రామంలో ఉన్నటువంటి జిఎస్ఈఎల్‌సిటిఎఫ్‌టి హాస్టల్ వీఐ బ్రోక్ చిల్డ్రన్స్ హాస్టల్‌ను తనిఖీ చేశారు. తదనంతరం పోస్ట్ మెట్రిక్ డిగ్రీ గిరిజన బాలుర వసతిగృహం భద్రాచలంను హాస్టల్లో తనిఖీ చేశారు. ఈ డిగ్రీ హాస్టల్‌లో మెనూ సరిగా పాటిస్తున్నారా... లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.వార్డెన్, సిబ్బందిని పలు సూచనలు చేశారు.

# సజావుగా ధాన్యం కొనుగోలు జరిగేలా పటిష్ట కార్యాచరణ రూపొందించాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**సన్న, దొడ్డు రకం దాన్యం కొనుగోలుకు వేర్వేరు కేంద్రాలు ఏర్పాటు**

**గ్రామాలలోనే తేమ శాతం పరిశీలించి నాణ్యమైన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చేలా చర్యలు**

**కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పన**

**సన్న రకం ధాన్యాన్ని వ్యవసాయ అధికారులు పక్కాగా ధ్రువీకరించాలి**

**ధాన్యం రవాణాకు అవసరమైన వాహనాలను సన్నద్ధం చేయాలి**

**ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



**ఖమ్మం, మార్చి 25, ప్రభాతవార్త :** యాసంగి మార్కెటింగ్ సీజన్ లో ఖమ్మం జిల్లాలో సజావుగా ధాన్యం కొనుగోలు జరిగేలా పటిష్ట కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం భక్త రామదాసు కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ లో ధాన్యం కొనుగోలు ఖమ్మం జిల్లాలో విజయవంతంగా జరిగిందని అభినందించారు. రైతు కోసం పనిచేస్తున్నామనే అంశాన్ని ప్రతి ఒక్కరు జ్ఞాపకం పెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు. రైతులు పండించిన వరి పంట విస్తీర్ణం, పంట కోతల సమయం, కొనుగోలు కేంద్రాలకు ఎప్పుడు పంటలు తీసుకుని వస్తారనే అంశం వ్యవసాయ శాఖ ప్రణాళిక బద్ధంగా షెడ్యూల్ చేయాలని అన్నారు. సన్న రకం, దొడ్డు రకం దాన్యం కొనుగోలుకు వేర్వేరు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వచ్చే ధాన్యం అంచనా ప్రకారం అవసరమైన వెయింగ్, తేమ యంత్రాలు, ప్యాడీ క్లీనర్, టార్పాలిన్, గన్ని సంచులు మొదలైన మౌళిక వసతులు ఉండేలా చూడాలని అన్నారు. వెయింగ్ యంత్రాలను, తేమ యంత్రాల పని తీరు చెక్ చేసి సర్టిపై చేయాలని అన్నారు. త్రాగు నీరు, విద్యుత్ సరఫరా, లైట్లు మొదలగు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. వేసవి దృష్ట్యా త్రాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని, చల్లని త్రాగు నీరు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, అవసరమైన మేర ఓఆర్ఎస్ ప్యాకేట్లు పెట్టుకోవాలని అన్నారు. వడదెబ్బ తగిలితే వారికి ప్రాథమిక చికిత్స అందించే ఏర్పాటు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన టెంట్లను ఏర్పాటు చేయాలని అన్నారు. రైతులు పండించిన సన్న రకం ధాన్యాన్ని వ్యవసాయ విస్తరణ అధికారులు సర్టిపై చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలోనే తేమ యంత్రాలు అందుబాటులో పెట్టి, తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వచ్చేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ముందుగా రైతులకు బస్తాలు ఇవ్వడానికి వీలు లేదని అన్నారు. కొనుగోలు సమయంలో మాత్రమే రైతులకు బస్తాలు ఇవ్వాలని అన్నారు. కొనుగోలు కేంద్రంలో అందుబాటులో ఉన్న బస్తాల వివరాలను ఎప్పటికప్పుడు నోటీసు బోర్డులో అప్ డేట్ చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత వెంటనే వివరాలను ట్యాబ్ ఎంట్రీ చేసేలా చూడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలకు నూతన సిమ్ కార్డులను అందించి డేటా ఎంట్రీ సత్వరం జరిగేలా చూడాలని అన్నారు. రైతులకు 48 గంటల వ్యవధిలో డబ్బులు జమ అయ్యేలా చూడాలని అన్నారు. రైస్ మిల్లులో ఎట్టి పరిస్థితుల్లోనూ తాళ్ళు కట్ చేయడానికి వీలు లేదని, నాణ్యతను కొనుగోలు కేంద్రాల దగ్గరే పరిశీలించి పంపాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద, రైస్ మిల్లుల వద్ద ఎక్కడ హమాలీల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు ఒకేసారి జరుగుతున్న నేపథ్యంలో రవాణా వాహనాలకు ఇబ్బందులు రాకుండా మందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైస్ మిల్లులకు తరలించేలా పటిష్ఠ వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సరిహద్దు ప్రాంతాలలో ఇతర రాష్ట్రాల నుంచి సన్న రకం ధాన్యం రాకుండా చూడాలని అన్నారు. అనంతరం వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ద్వారా రైతులందరికీ విజ్ఞప్తి పేరున రబీ వ్యవసాయ మార్కెటింగ్ సీజన్ కు సంబంధించిన కనీస మద్దతు ధరలు తెలిపే కరపత్రాన్ని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ సన్యాసయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీం, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా సహకార అధికారి గంగాధర్, ప్రత్యేక అధికారులు, సెంటర్ ఇన్చార్జి లు ఐ.కె.పి., సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భద్రతపై ప్రత్యేక దృష్టి

**శాంతి భద్రతల సమస్యల మీద సమన్వయం**

**నిబంధన విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు**

**ప్రతి అంశంలో కార్యచరణతో ముందుకెళ్లాలి**

**జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



**క్రైమ్ ఖమ్మం మార్చి 25 ప్రభాతవార్త**

ప్రతి పోలీస్ స్టేషన్లో ప్రజల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా పోలీసు కమిషనర్ సునీల్ దత్తు ఆదేశించారు, మంగళవారం జిల్లా పోలీస్ కమిషనర్ కాన్ఫరెన్స్ కార్యాలయంలో నేర సమీక్ష సమావేశంలో మాట్లాడారు, శాంతి భద్రతలు తలెత్తకుండా సమన్వయం చేసుకోవాలని సూచించారు, ప్రభుత్వ ఆదేశాల మేరకు నిబంధన విరుద్ధంగా వ్యవహరించి అక్రమ రమాణువులు పూర్తిగా కట్టడి చేయాలని కోరారు, పోలీస్ స్టేషన్ వారిగా నమోదైన గ్రేవ్ నాన్న గ్రేవ్ ఫోక్ షో కేసుల్లో చేసిన దర్యాప్తు వివరాల పురోగతిని వివరించారు పెండింగ్ కేసుల దర్యాప్తు విచారణ స్థితిగతులు వాటి ఉపయోగాలు సత్వర పరిష్కారం సక్రమ విచారణ కోసం సంబంధిత దర్యాప్తు అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు, ప్రభుత్వ అభివృద్ధి పథకాల్లో భాగంగా నిర్వహించే రోడ్డు విస్తరణ పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూసుకోవాలన్నారు, బెట్టింగ్ లోన్ యాప్ కార్యకర్తలు పై పూర్తిగా సమాచారం వస్తే వెంటనే దాడులు చేయాలని కోరారు, సమాజంలో నేరం చేసిన వారు ఎవరైనా శిక్షల నుండి తప్పించుకోలేరు అనే భావన నేరస్తుల్లో కలిగించాలని వివరించారు, కీలకమైన కేసుల్లో కేసు నమోదు నుంచి అభియోగ పత్రాలు దాఖల వరకు ప్రత్యక్షంలో కార్యచరణ ప్రణాళికతో ముందుకెళ్లాలన్నారు, అలవాటుగా నేరాలు చేసి నేరస్తులకు హిస్టరీ సీట్లు తెరిచి సరిహద్దు జిల్లాల పోలింగ్ చేసిన అధికారులకు నిరంతరం సమాచారాన్ని పంచుకోవాలన్నారు, అలాంటి వారి కదలికలపై నిఘా ఉంచి తద్వారం భవిష్యత్తులో ఎటువంటి నేరాలు జరగకుండా నివారించాలన్నారు, నిర్మానుష్య ప్రాంతాలను అడ్డాలుగా చేసుకోవడం అసాంఘిక చట్ట వ్యతిరేకం కార్యక్రమాలకు పాల్గొని వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలన్నారు, పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించాలన్నారు, ఈ సమావేశాలలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ ఏ నరేష్ కుమార్ శిక్షణ ఐపిఎస్ అధికారి రిత్విక్ సాయి ఏసీపి లు రమణమూర్తి తిరుపతిరెడ్డి రెహమాన్ రఘు వెంకటేశ్ సామరాజు రవి సర్వర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు,




**ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్**



# శ్రీ లక్ష్మి బాలాజీ సేవ సమితి ఆధ్వర్యంలో కోటి , గోటి తలంబ్రాల శోభయాత్ర

**ఖమ్మం కల్చరల్ మార్చి 25 ప్రభాతవార్త:**



ఖమ్మం కమాన్ బజార్ వెంకటేశ్వరస్వామి ఆలయం నుండి ఇందిరా నగర్ పర్ణశాల వరకు శ్రీ రామనామ జపనామంతో ఆ భద్రాద్రి రామయ్య అనుగ్రహంతో తయారు చేసిన కోటి తలంబ్రాల శోభయాత్ర ను శ్రీ లక్ష్మి ్మ బాలాజీ సేవ సమితి అధ్యక్షురాలు వడ్డే లక్ష్మి ్మ ఆద్వర్యంలో అంగరంగ వైభోగంగా కోలాటాలు , దండ్య , భజన బృందాల తో ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ వీరాస్వామి , ఖమ్మం , మహబూబాద్ ఇన్స్పెక్టర్ రెంటల సమత , ఈఓ శ్రీకాంత్ , వెంకటేశ్వర స్వామి ఆలయం ఈఓ వేణుగోపాలచర్యులు , ఆలయ సిబ్బంది , పలుదేవలయ ఈఓ లు మరియు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు దేవకి వాసుదేవరావు , వేములపల్లి సీతారాంబాబు , పోలాస్ శ్రీనివాస్ , చోడవరపు కిషోర్ , చోడవరపు పుండరీ , వేల్పుల సుధాకర్ , వీరవెల్లి రాజేష్ , అరవపల్లి విద్యాసాగర్ , నాళ్ళ బాలు , బోయినపల్లి చంద్రశేఖర్ , కందుల శ్రీ కృష్ణ , గర్మ్నతి దీపక్ , సాయి బజన మండలి గన్నవరపు నాగేశ్వవు లు పాల్గొని ప్రారంభించరు . ఈ కార్యక్రమంలో పలు భక్త బృందాల నుండి సుమారుగా 2000 వేల మంది భక్తులు పాల్గొన్నారు . సీతా రాములు , లక్షణ , హనుమంత్ వేష ధారణ భక్తులను ప్రత్యేకంగా ఆకర్షింప చేశాయి . గత నాలుగు సంవ్సరాలుగా శ్రీ లక్ష్మి ్మ బాలాజీ సేవ సమితి ఆధ్వర్యంలో కోటి గోటి తలంబ్రాలు ఖమ్మం లో శోభయాత్ర పూర్తి చేసుకుని భద్రాచలం వెల్లి ఆలయ అధికారులు , అర్చకుల సమక్షం లో తలంబ్రాలు అందచేయటం జరుగుతున్నదని అదేవిధంగా ఈ సంవ్సరం 2 కింటలు పైన ఇవ్వటం జరుగుతుందని శ్రీ లక్ష్మి ్మ బాలాజీ సేవ సమితి అధ్యక్షురాలు వడ్డే లక్ష్మి ్మ అన్నారు . ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు వి పూర్ణచంద్రచేశర్ , యం వెంకటరమణ , వి వెంకటేశ్వర్లు , రేవతి , ఎన్ నాగమణి , శ్రావణి , ఉమ , టోటల్ సమితి




# మాకు రెండు పంటలకు నీళ్లు అందేలా చర్యలు తీసుకోవాలి

**-పేరంటాల చెరువు తూము,కాలువలకు మరమ్మతులు చేయాలి**

**- బీటీపీఎస్ యాస్ రాకుండా చూడాలి**

**-మణుగూరు మండలం పేరంటాల చెరువు ఆయకట్టు రైతులు**



**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి25 ః**

మాకు రెండు పంటలకు సాగు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని, పేరంటాల చెరువు తూము, కాలువలకు మరమ్మతులు చేయాలని మణుగూరు మండలం సాంబాయిగూడెం గ్రామం పేరంటాల చెరువు ఆయకట్టు రైతులు అన్నారు. మంగళవారం వారు మణుగూరు స్నేహా గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. వర్షాకాలంలో అడవి నుంచి వచ్చే వరద వల్ల చెరువు నిండి తూము వద్ద కట్ట తెగే పరిస్థితి వస్తే ఇరిగేషన్ అధికారులు మావల్ల కాదని చేతులేతేస్తే బీటీపీఎస్ సీఈ బిచ్చన సహాయంతో జేన్కో అధికారులు గ్రావెల్, ఇసుక బస్తాలతో కట్ట కట్టి నీళ్లు అపారని అన్నారు. మా ఆయకట్టుకు రెండు పంటలకు సాగునీరు పుష్కలంగా వచ్చిందన్నారు. వర్షా కాలం రాకముందే ఇరిగేషన్ శాఖ అధికారులు తూముకు మరమ్మతులు చేయాలని పూడిపోయిన కాలువలను బాగు చేయాలన్నారు. యాసంగి, వర్షా కాలం రెండు పంటలకు నీళ్లు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని రకాలుగా బీటీపీఎస్ అధికారులు కూడా పంట పొలాలకు నీళ్లు అందేలా చొరవ తీసుకోవాలన్నారు. ప్రధానంగా యాస్ రాకుండా నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ విలేకర్ల సమావేశంలో మాజీ సర్పంచ్ కాయం తిరుపతమ్మ, షేక్ మురుసుద్దీన్, శోభన్‌బాబు, వెంకటనర్సయ్య, కృష్ణయ్య, రామయ్య, నారాయతణ, రాము, వెంకన్న, నర్సయ్య, లింగయ్య, గిరిబాబు, కుమారస్వామి, భాస్కర్, సుధాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మ్యాన్‌రైడింగ్ పనులు సకాలంలో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలి

**- మణుగూరు ఏరియాలో పర్యటించిన డైరెక్టర్(ఈఅండ్ఎం) సత్యనారాయణరావు**

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి25 ః**



కొండాపురం భూగర్భగనిలో మ్యాన్‌రైడింగ్ సిస్టం పనులు పటిష్టమైన జాగ్రత్తలతో సకాలంలో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సింగరేణి సంస్థ డైరెక్టర్(ఈఅండ్ఎం) డి.సత్యనారాయణరావు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ఏరియాలో పర్యటించి కొండాపురం భూగర్భగనిని సందర్శించి అక్కడ జరుగుతున్న బంకర్, మ్యాన్‌రైడింగ్ సిస్టం పనులను పరిశీలించారు. అనంతరం పీకేఓసీ-2ను సందర్శించి వ్యూపాయింట్ ద్వారా బొగ్గు ఉత్పత్తి, ఓబీ వెలికితీత పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మ్యాన్‌రైడింగ్ సిస్టం పనులపై అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. భారీ యంత్రాల పనిగంటలను పూర్తిస్థాయిలో వినియోగించుకొని రక్షణతో కూడిన బొగ్గు ఉత్తత్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్, పీకేఓసీ పీవో టి.లక్ష్మిపతిగౌడ్, కేపీయూజీ ఏజెంట్ టి.వీరభద్రరావు, ఏరియా ఇంజనీరు ఆర్.శ్రీనివాస్, వీరభద్రుడు, సురేష్, నర్సింహారావు, సీహెచ్ శ్రీనివాస్, రాజేశ్వరరావు, ప్రశాంత్, కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వసతిగృహాల్లో హెల్త్‌క్యాంపులు

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి25 ః**

మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మంగళవారం వసతిగృహాల్లో హెల్త్‌క్యాంపులు నిర్వహించారు. మణుగూరు మండల కేంద్రంలోని ఎంజేపీటీబీసీ, టీటీడబ్ల్యూయూఆర్‌జేసీలోని విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నిషాంత్‌రావు, హెచ్‌ఈ పరంగిణి, రాంప్రసాద్, సుమ, రవి, భవానీ, శైలజ, సౌభాగ్య తదితరులు పాల్గొన్నారు.



# క్రీడాకారులకు అభినందనలు

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి25 ః**



భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్(బీటీపీఎస్) క్రికెట్ క్రీడాకారులను మంగళవారం చీఫ్ ఇంజనీరు బిచ్చన్న ప్రత్యేకంగా అభినందించారు. ఇటీవల కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టు భూపాలపల్లి నందు ఇంటర్ ప్రాజెక్టు క్రికెట్ టోర్నమెంట్‌లో ప్రథమస్థానం కైవసం చేసుకున్న బీటీపీఎస్ క్రీడాకారులు మర్యాదపూర్వకంగా సీఈ బిచ్చన్నను కలవడంతో ఆయన వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ(అడ్మిన్) పి.పార్వతి, డీవైసీసీఏ బి.శ్రీనివాసరావు, ఎస్ఈ శ్రీనివాసరావు, రమేష్‌బాబు, చంద్రశేఖర్, డీఈ మూర్తి, స్పోర్ట్స్ సెక్రెటరీ కల్తీ నర్సింహారావు, జట్టు మేనేజర్ ఎం.నాగేశ్వరరావు, కెప్టెన్ గోపాలకృష్ణ, అశోక్, కార్తీక్, నరేష్, విఠల్, వినోద్, నరేష్, అనిల్‌కుమార్, ప్రేమ్స్, రమేష్, తిరుపతి, ప్రవీణ్‌కుమార్, సంపత్, నవీన్‌రెడ్డి, రవికుమార్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# త్వరగా ఏటీసీ నిర్మాణ పనులు పూర్తిచేయాలి

**- ఆర్‌డీడీ బి.సీతారాములు**

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి25 ః**

మణుగూరు ప్రభుత్వ ఐటీఐ కళాశాల ఆవరణంలో నిర్మిస్తున్న అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్(ఏటీసీ) భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేయాలని ఆర్‌డీడీ బి.సీతారాములు అన్నారు. ఆయన మంగళవారం ఏటీసీ నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అన్ని విభాగాలకు సంబంధించిన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తిచేయాలన్నారు. పినపాక ఏజెన్సీలోని విద్యార్థులకు ఏటీసీ మరింత ప్రయోజనకరంగా ఉంటుందని, ఆధునిక సాంకేతిక విద్యావిధానంతో నైపుణ్యాలు పెంచుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో టీవో జి.రవి, సూపరింటెండెంట్ టీఎన్.జ్యోతిరాణి, వీటీవోలు జీవీ కృష్ణారావు, ఎం.శ్రీనివాసరావు, నర్సయ్య, వేణుగోపాలరెడ్డి, ఏటీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సాగునీటి సమస్య పరిష్కరించండి

**- ఎంపిడిఓకు వినతి పత్రం అందించిన ఆదివాసి నాయకులు**

**పినపాక ప్రభాతవార్త, మార్చి 25:**



మండల పరిధిలో పలు గ్రామాలలో నెలకొన్న త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని జాతీయ ఆదివాసి సంఘం జిల్లా నాయకులు గొగ్గల రామకృష్ణ దొర సంఘ నాయకులు కొమరం శీను,కురసం సారయ్య,నేతకాని సంఘం ఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు గుమాసు శంకర్ ఎంపిడివో సునీల్ కుమార్ ను మంగళవారం కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జగ్గారం గ్రామంలోని బోరు బావి నుంచి త్రాగునీటి సమస్య ఉన్న ఇండ్లకు పైపులైన్ వేయాలని కోరారు. అదేవిదంగా పెంటన్నగూడెం గ్రామంలోని దళిత వాడకు మంచినీటి కోసం బావికి వెళ్లే రహదారి సరిగా లేక ఎంతో కాలం నుంచి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, తాటికుంట మూల ఆర్ అండ్ బి రోడ్డు నుంచి కొత్త గుంపు మంచినీటి భావి వరకు గ్రావెల్ రోడ్డును మంజూరు చేయాలని వారు కోరారు. మంచినీటి సమస్యపై స్పందించి ఎంపిడివో మిషన్ భగీరథ ఏ ఈ తో చరవానిలో మాట్లాడి సమస్యను వెంటనే తీర్చాలని ఆదేశించారు. రెండు మూడు రోజుల్లో మండల వ్యాప్తంగా తాగునీటి సమస్య ఉన్నచోట్ల పరిష్కరిస్తానని ఎంపీడీవో సునీల్ హామీ ఇచ్చారు.

# యువత బెట్టింగ్ వ్యసనాలకు దూరంగా ఉండాలి

**- ఎస్సై రాజ్ కుమార్**

**పినపాక ప్రభాతవార్త, మార్చి 25:**



ఇటీవల యువత ఆన్లైన్ బెట్టింగ్స్ లో పాల్గొని అప్పులపాలై ఆత్మహత్య చేసుకుని నిండు ప్రాణాలని పోగొట్టుకుంటున్నరని ఇలాంటి ఘటనలు మండలంలో జరగకుండా చూసుకునే బాధ్యత తల్లిదండ్రులకు, ప్రజలకు ఉందని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం మాట్లాడుతూ తల్లితండ్రులు తమ పిల్లలు ఫోన్లలో ఏం చేస్తున్నారనే విషయన్ని నిత్యం గమనిచాలని ఎస్సై రాజ్ కుమార్ తెలియజేశారు. ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లలకు అవసరానికి మించి డబ్బులు ఇవ్వకూడదు అని అన్నారు. ఐపీఎల్ బెట్టింగ్ లకు, పేకాట,అసాంఘిక కార్యకలాపాలకు ఎవరైనా పాల్పడితే డయల్ 100 లేదా పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. అలాంటి బెట్టింగ్‌కు పాల్పడే వారి పై కఠినంగా ఉంటామని హెచ్చరించారు. ప్రస్తుతం యువత పేకాట,ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ లతో ఆర్థికంగా దెబ్బతిని ఆత్మహత్య చేసుకుంటున్నారు. బెట్టింగ్ సరదాగా మొదలై వ్యసనంగా మారుతుందని, మొబైల్ ఫోన్ లలో బెట్టింగ్ యాప్ ఉన్నా కేసులు నమోదు చేస్తాం అన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని సబ్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్ తెలియజేశారు.

# అరెస్టులను ఖండిస్తూ ఆశా కార్యకర్తల నిరసన

అశ్వారావుపేట రూరల్, మార్చి 25 ప్రభాతవార్త:
పలు సమస్యల పరిష్కారానికై హైదరాబాద్ హెల్త్ కమీషనర్ కార్యాలయం వద్ద చేపట్టిన ధర్నా వద్ద అక్రమంగా లాఠీచార్జీ చేసి ఆశాలను అరెస్టు చేయడాన్ని నిరశిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రం అశ్వారావుపేటలో ప్రదర్శన నిర్వహించి అనంతరం రింగ్‌రోడ్ సెంటర్‌లో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్‌రావు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో సమస్యలు పరిష్కరించాలని సమ్మెచేస్తున్న ఆశా కార్యకర్తల సమ్మె శిబిరానికి వచ్చిన ప్రస్తుత మంత్రులు, ఎమ్మెల్యేలు మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆశాలకు మెరుగైన వేతనాలు ఇచ్చి వారి సంక్షేమానికి కృషిచేస్తామని అనేక వాగ్దానాలు చేశారని అన్నారు. కాని అధికారంలోకి వచ్చిన ఇంతకాలం అయినా ఆశాల వేతనాల పెంపుగురించి ఒక్కమాట కూడా మాట్లాడలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని ఆశా కార్యకర్తలు గొంతెత్తితే అక్రమ అరెస్టులకు పూనుకుంటుందని అన్నారు. ప్రజా ఉద్యమాలు అణచివేసిన ఏ పాలక పార్టీ కూడా ఎక్కువ కాలం మనుగడలో లేదని అది గుర్తుపెట్టుకొని పరిపాలన



కొనసాగించాలని హితవు పలికారు. ఇదిలా ఉండగా ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేయడాన్ని పోలీస్‌లు అడ్డుకొని ఆశా కార్యకర్తలను, సిఐటియు నాయకులను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అనంతరం స్వంత పూచీకత్తుపై విడుదల చేశారు. ఈ కె భారతి, చిలకమ్మ, నాగమణి, దుర్గమ్మ, భవాని, బుల్లెమ్మ, రజని, తిరుపతమ్మ, సుభాని, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు ఇళ్ళ స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి

## - సిపిఐ మాస్‌లైన్ ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతి

దమ్మపేట, మార్చి 25 ప్రభాతవార్త:
అర్హులైన వారందరికి ఇండ్లు, ఇండ్ల స్థలాలు, ఆసరా పింఛన్లు, కొత్త రేషన్‌కార్డులు ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అమర్లపూడి రాము మాట్లాడుతూ దమ్మపేట మండలంలో అనేక మంది నిరుపేదలకు ఉండటానికి ఇళ్ళు లేక అనేక బాధలు పడుతున్నా పట్టించుకునే నాధుడే లేడని, ఏ పార్టీ అధికారంలో ఉన్నా వారి సమస్యలు పరిష్కరించడం లేదని అన్నారు. ఓట్లకు ముందు మీ సమస్యలు పరిష్కరిస్తామని అనేక హామీలు ఇచ్చి ఓట్లు వేయించుకొని గెలిచిన తరువాత ముఖం చాటేస్తున్నారని అన్నారు. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాటల గారడీతో కాకుండా అర్హులైన వారికి ఇండ్లు, స్థలాలు ఇచ్చి నిర్మించి ఇవ్వాలని, ఆసరా పింఛన్లు ఇవ్వాలని కోరారు. అదే విధంగా మండలంలో ప్రభుత్వ భూములు కబ్జా చేసిన వారి వద్ద నుండి స్వాధీనం




చేసుకొని దమ్మపేటలో ఇళ్ళ స్థలం లేని వారికి ఇళ్ల స్థలం ఇవ్వాలని లేకుంటే మాస్‌లైన్ నాయకత్వాన ఇళ్ళ స్థలాలు లేని పేదల పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పందూరి వీరబాబు, గంగాధర నాగమణి, దాసరి సుజాత, పి జగదీష్, నాగవల్లి, దుర్గాప్రసాద్, ఝాన్సీ, భారతి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# నేడు వికెడివి కళాశాలలో సెమినార్

అశ్వారావుపేట రూరల్, మార్చి 25 ప్రభాతవార్త:
నేడు అనగా బుధవారం స్థానిక వికెడివి కళాశాలలో ప్రముఖ విద్యావేత్త, ఎపిజె అబ్దుల్‌కలామ్ నేషనల్ అవార్డు గ్రహీత ఎండి గౌస్ పాషా ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సెమినార్‌లో ఐటి మరియు నాన్ ఐటి, మెడికల్ కోడింగ్ శిక్షణ ఏ విధంగా తీసుకోవాలి అనే దానిపై, ఎంఎన్‌సి కంపెనీలలో ఉద్యోగం ఎలా సాధించుకోవాలని, సాఫ్ట్ స్కిల్స్, కమ్యునికేషన్ స్కిల్స్ ఏ విధంగా సాధించాలని అనేదానిపై గ్రాండ్ సెమినార్ ఉదయం 10గంటలకు కళాశాల ఆవరణలో జరుగుతుందని తెలిపారు. కావున ప్రస్తుతం డిగ్రీ చదువుతున్న వారు, డిగ్రీ పూర్తి అయినవారు, పిజిబి ఫార్మసీ, ఐటిఐ పూర్తి చేసిన వారు హాజరు కావచ్చునని తెలిపారు.

# మాకు ఉపాధి కల్పించాలి

## - ఇసుక, బొగ్గు లారీలను నిలిపివేసిన రాజుపేట గ్రామస్తులు

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి25 ః



మాకు ఉపాధి కల్పించాలని కోరుతూ రాజుపేట గ్రామస్తులు మంగళవారం ఇసుక ర్యాంపుల నుంచి వచ్చే లారీలను, మణుగూరు ఓసీ నుంచి వచ్చే బొగ్గు లారీలను అడ్డుకొని నిలిపివేశారు. ఇసుకరీచ్‌ల్లో లారీలపై పట్టాలు కప్పుకునే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. దుమ్మూధూళి విపరీతంగా వస్తుందని నియంత్రణకు వాటర్‌స్ప్రే చేయాలని కోరారు. మా సమస్యను పరిష్కరించేవరకు ఇసుక, బొగ్గు లారీలను మా గ్రామం మీదుగా వెళ్లనివ్వమని లారీలకు అడ్డంగా కుర్చీలు వేసుకొని గ్రామస్తులు కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో రాజుపేట గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో స్పెషలిస్టులు నియామకం

## - పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



మణుగూరు, ప్రభాతవార్త, మార్చి25 ః
మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో నూతనంగా ఏడుగురు స్పెషలిస్టులను ప్రభుత్వం నియమించినట్లు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. ఆయన మంగళవారం ప్రభాతవార్తతో ప్రత్యేకంగా మాట్లాడారు. పినపాక ఏజెన్సీలోని ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందజేసేందుకు అవసరమైన అన్నిరకాల చర్యలు చేపడుతున్నట్లు మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి కొత్తశోభను తీసుకొచ్చేవిధంగా కృషిచేస్తున్నట్లు తెలిపారు. ఆస్పత్రిలో నూతనంగా గైనకాలజిస్ట్-2, అనస్తాలజిస్ట్-2, పిల్లల వైద్యులు-1, జనరల్ ఫిజీషియన్-1, రేడియాలజిస్ట్-1 చొప్పున ఏడుగురిని నియమించడం జరిగిందన్నారు. గతంలో ఆరుగురు వైద్యులు ఉన్నారని, ఇప్పుడు మొత్తం 13మంది మెరుగైన వైద్యసేవలందించడం కోసం వైద్యశాలలో అందుబాటులో ఉన్నారని ఆయన అన్నారు. పినపాక నియోజకవర్గ ప్రజలు ఆస్పత్రిలో వైద్యసేవలను వినియోగించుకోవాలని, ఆస్పత్రి అభివృద్ధికి వైద్యుల సంఖ్యను మరింత పెంచేందుకు కృషిచేస్తానని ఆయన తెలిపారు.

# అశ్వారావుపేట వార్త

# రాష్ట్ర స్థాయి పోటీల్లో మండల విద్యార్థినికి కాస్యపతకం



దమ్మపేట, మార్చి 25 ప్రభాతవార్త:
రాష్ట్ర స్థాయిలో జరిగిన అథ్లెటిక్స్ పోటీల్లో మండల విద్యార్థినికి కాస్య పతకం దక్కింది. మండల పరిధిలోని దుర్గం గొల్లగూడెం ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినిలు మడకం కృష్ణవేణి, గుర్రం పావనిలు రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్, కొల్లూర్ గౌడియా క్రీడా పాఠశాలలో జరిగిన పోటీల్లో పాల్గొన్నారు. ఈ పోటీల్లో జావెలింగ్ త్రోలో మడకం కృష్ణవేణి కాస్యపతకం గెలుపొందింది. ఈ మేరకు మంగళవారం పాఠశాలలో విద్యార్థులను శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం చింత చంద్రకళ, వ్యాయామ ఉపాధ్యాయురాలు కుర్సం వాణి, వార్డెన్ కోండ్రు శ్యామల, పెంటయ్య, సీతారాం, రమేష్, అరుణ, సౌమ్య, పాపయ్య, భాస్కర్‌రావు, శ్రీదేవి, సువర్ణ, రాజేష్, నాగేంద్రమ్మ, ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

## - అరెస్టులను ఖండిస్తూ ఆశా కార్యకర్తల నిరసన

దమ్మపేట, మార్చి 25 ప్రభాతవార్త:




ఆశా కార్యకర్తలు తమ సమస్యల పరిష్కారానికై హైదరాబాద్ హెల్త్ కమీషనర్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తుంటే అరెస్టులు చేయడాన్ని నిరశిస్తూ మండల కేంద్రం దమ్మపేట ప్రధాన సెంటర్‌లో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఆశా కార్యకర్తలకు రూ.18వేల వేతనంతో పాటు వారి సంక్షేమానికి తగు చర్యలు తీసుకుంటామని ఆనాటి ఆశా కార్యకర్తల సమ్మె శిబిరానికి కాంగ్రెస్ నాయకులు వచ్చి అనేక వాగ్దానాలు చేశారని అన్నారు. కాని అధికారంలోకి వచ్చిన పట్టించుకోక పోవడంతో ఆశాలకు రూ.18వేల వేతనం ఇవ్వాలని, చట్టబద్ధ సౌకర్యాలు కలి ్పంచాలని ప్రభుత్వాన్ని ఉద్యమాల ద్వారా ప్రశి ్నస్తుంటే తట్టుకోలేక కార్మికుల ఇళ్ళకు వచ్చి అరెస్టులు చేయడం, ధర్నాలకు వెళుతున్న వారిని నిర్బంధించి పోలీస్ స్టేషన్‌లకు తరలించడం వంటివి చేయడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. వెంటనే ఆశా కార్యకర్తల న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కొప్పుల శ్రీను, సునీత, వరదరాణి, రజని, సంధ్య, సుజాత, కుమారి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# ఈజీఎస్ పనులపై ప్రజా వేదిక

**- రూ.59,584 రికవరీకి ఎస్ఆర్పి నివేదిక**

**- సక్రమంగా లేని రిజిస్టర్లు పనుల ప్రదేశాల్లో కనబడని నేమ్ బోర్డులు**

**- రికవరీలకు అధికారుల ఆదేశాలు**



**కారేపల్లి మార్చి 25 ప్రభాతవార్త :**

జాతీయ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి సామాజిక తనిఖీ బృందం నిర్వహించిన ఆడిట్లో ఆసక్తికరమైన విషయాలు బహిర్గతమయ్యాయి. ఆయా పంచాయతీలలో రిజిస్టర్ల నిర్వహణ సక్రమంగా లేదని పనుల ప్రదేశాల్లో నేమ్ బోర్డులు ఏర్పాటు చేయకపోవడం, సర్వే రిజిస్టర్ల లేకపోవడంకూలీల వేతనాల చెల్లింపులు హెచ్చుతగ్గులు పే షీట్స్ పంపిణీ చేయకపోవడం లాంటి అంశాలను ఆడిట్ బృందం సభ్యులు కనుగొన్నారు. అదేవిధంగా మండల వ్యాప్తంగా జరిగిన పనులకు ఎస్ ఆర్ పి రజిత నివేదికలో 59 వేల 584 రూపాయలు రికవరికి సూచించారు. వివరాల్లోకెళ్లేసింగరేణి మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కు సంబంధించి ఏప్రిల్ 1 తేదీ2023 నుండి 31 మార్చి 2024 వరకు 41 గ్రామ పంచాయతీల్లో 487పనులకు సంబంధించి ఏడు కోట్ల 45 లక్షల 39వేల 985 రూపాయల వ్యయంపై 16వ సామాజిక తనిఖీకి సంబంధించి నివేదిక అందజేశారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణంలో ప్రజా వేదిక నిర్వహించగా డి ఆర్ డి ఏ అడిషనల్ పిడి మంచు శ్రీనివాసరావు ప్రిసైడింగ్ అధికారిగా వ్యవహరించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పనులకు సంబంధించి సామాజిక బృందం సమర్పించిన నివేదిక ఆధారంగా ఆయా పనుల అంశాలలో రికవరీలకు ఆదేశిస్తే పది రోజుల్లో సమాధానం ఇవ్వాలని తెలిపారు. అలా చేయకపోతే పంచాయతీ కార్యదర్శులు గాని టెక్నికల్ అసిస్టెంట్ లో సిబ్బంది వేతనాల్లో పైకం రికవరీ లు ఉంటాయని తెలిపారు, ఇకపోతే గతంలో పనిచేసిన పంచాయతీల కార్యదర్శిలు రికార్డు ఇవ్వలేదని అధికారుల దృష్టికి సామాజిక బృందం సభ్యులు తీసుకెళ్లారు. క్షేత్రం తండ పంచాయతీలో 11 లక్షల 62 వేల858 రూపాయల విలువ గల పనులు జరిగాయని అయితే ఎవెన్యూ ప్లాంటేషన్ కు సంబంధించి 174 మొక్కలకు గాను పది రోజులు పనికి 65 రోజులు చేసినట్లు చూపించి 16,500 ఎక్సెస్ అమౌంట్ చెల్లించారని ఆడిట్ సభ్యులు నివేదిక లో పేర్కొన్నారు. అయితే ఈ విషయమై విచారణ చేసి రికవరీ చేసే విధంగా చూస్తామని డి ఆర్ డి ఏ అడిషనల్ పీడీ తెలిపారు. మాదారం గ్రామపంచాయతీలో 28 లక్షల రూపాయలకు పైగా పనులు నిర్వహించారురికవరీకి ఆదేశించినట్లు అధికారులు తెలిపారు. మాదారం గ్రామపంచాయతీలో 28 లక్షల రూపాయల పైగా పనులు జరిగినట్లు సామాజిక బృందం సభ్యులు తెలిపారు. అయితే గోవింద తండాలో ఆశా వర్కర్ బర్మావత్ శాంతి. ఉపాధి పనులకు హాజరైనట్లు గుర్తించినట్లు తెలిపారు. అయితే ప్రభుత్వపరంగా విధులు నిర్వహిస్తున్న వారు ఉపాధి హామీ పనుల్లో పాల్గొనకూడదని అమౌంట్ రికవరీకి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీడి శ్రీదేవి,డివిఒ సత్రియ, క్వాలిటీ కంట్రోల్ డిఈ వీరయ్య,ఎంపీడీవో సురేందర్, ఎంపీఒ రవీందర్ ప్రసాద్,ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో బానోత్ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# గాజుల తండా వాసులకు ఉపాధి పనులు కల్పించండి

**- అడిషనల్ పీడీకి వినతి పత్రం అందజేసిన ఎస్కే జానీ**



**కారేపల్లి మార్చి 25 ప్రభాతవార్త :**

సింగరేణి మండలం గుట్ట కింద గుంపు గ్రామపంచాయతీ గాజుల తండా వాసులకు ఉపాధి హామీ పనులు కనిపించాలని కోరుతూ మంగళవారం డి ఆర్ డి ఏ అడిషనల్ పిడి శ్రీనివాసరావుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ జానీ వినతి పత్రం అందజేశారు. గాజుల తండాకు చెందిన 80 మంది జాబ్ కార్డులు ఉన్న పనులు కనిపించలేకపోతున్నారని అన్నారు. గతంలో భాగ్యనగర్ తండా పంచాయతీలో జాబ్ కార్డులు నమోదు అయినట్టు తెలిపారు. అయితే ప్రస్తుతం గాజుల తండా గుట్ట కింద గుంపు పంచాయతీలో ఉండటంతో రెండు పంచాయతీలలో మాకు ఉపాధి పనులకు అవకాశం లేకుండా పోయిందన్నారు.. దీనికి సంబంధించి తగు విచారణ చేసి మాకు ఉపాధి హామీ పనులు లభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఆశ వర్కర్ల అక్రమ అరెస్టులు ప్రభుత్వ దౌర్జన్య చర్య: సిఐటియు



**కొణిజర్ల 25 ప్రభాతవార్త:**

సోమవారం నాడు హైదరాబాదులో శాంతియుతంగా ధర్నా చేస్తున్న ఆశ వర్కర్లను రాష్ట్ర ప్రభుత్వం మొండిగా, దౌర్జన్యంగా వ్యవహరించి ఆడబిడ్డలైన ఆశ వర్కర్లను అతి కిరాతకంగా హింసించి అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం కొణిజర్ల సిఐటియు ఆధ్వర్యంలో ఆశ వర్కర్లు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద నిరసన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు చెరుకుమల్లి కుటుంబరావు,అనుమోలు రామారావు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు చెల్లించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని హైదరాబాదులో ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్న సందర్భంలో ఆశ వర్కర్లను ఎక్కడికక్కడే దౌర్జన్యంగా అరెస్టు చేసి బంధించారని, హైదరాబాదులో శాంతియుతంగా ధర్నా నిర్వహిస్తున్న ఆశా వర్కర్లు ర్ను అతి కిరాతకంగా అరెస్టు చేసే సమయంలో పలువురు ఆశా వర్కర్లకు గాయాలు అయినాయని ఆశ వర్కర్లు అడిగేది గొంతెమ్మ కోరికలు కావని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అడుగుతున్నామని అన్నారు వెంటనే ప్రభుత్వం స్పందించి ఆశా వర్కర్లకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని లేనిచో ఆందోళన ఉధృతం చేస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు సాయి బి, కృష్ణవేణి కవిత, అరుణ, మణి, జ్యోతి, కైరునిషా, తదితరులు పాల్గొన్నారు.

# 28న కామేపల్లిలో మహాజన సభ

**- సీఈవో గాదె నాగయ్య**

**కామేపల్లి, మార్చి 25 ప్రభాతవార్త :**

కామేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయం ఆవరణంలో ఈనెల 28న ఉదయం 11 గంటలకు మహాజన సభ సమావేశం సొసైటీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం అధ్యక్షతన నిర్వహించనున్నట్లు సీఈఓ గాదె నాగయ్య మంగళవారం తెలిపారు.సభలో 1 అక్టోబర్ 2024 నుండి ఈనెల 27 వరకు జమ ఖర్చులు ఆమోదించుట, రబీ సీజన్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కామేపల్లి, కొత్త లింగాల సెంటర్లలో నిర్వహించుట, సంఘ వ్యాపార లావాదేవీలు సమీక్షించి ఎన్ పి ఏ తగ్గించుటపై సమీక్షించటం జరుగుతుందన్నారు.అదేవిధంగా అంచనా బడ్జెట్ ఆమోదించుట, సంఘం లో మరణించిన సభ్యుల వారసులకు వారసత్వ హక్కు కల్పించుట తదితర అంశాలను కూడా చర్చించి ఆమోదించడం జరుగుతుందన్నారు.పాలకవర్గ సభ్యులు, రైతులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని ఈ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# భగత్ సింగ్ వారసత్వాన్ని స్వీకరించాలి

**- పివైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ**

**కామేపల్లి, మార్చి 25 ప్రభాతవార్త:**

భగత్ సింగ్ 94వ,వర్ధంతి వారోత్సవాలలో భాగంగా కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో భగత్ సింగ్ వర్ధంతి ని మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా నివాళులర్పించారు.ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ పాల్గొని మాట్లాడారు.దేశంలో విద్యార్థులు, యువకులు భగత్ సింగ్ వారసత్వాన్ని స్వీకరించాలని పిలుపునిచ్చారు.సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, మతోన్మాదానికి వ్యతిరేకంగా పెట్టుబడిదారీ విధానానికి వ్యతిరేకంగా విద్యార్థి, యువజన తిరుగుబాట్లు రావాలన్నారు.ఈ కార్యక్రమం లో పివైఎల్ కామేపల్లి మండల కార్యదర్శి కోలా దర్గయ్య, నాయకులు నాగులు మీరా, కోటేష్, శ్రీను, కాంతం, సీతారాములు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



# ధనియాకుల హనుమంతరావును పరామర్శించిన వడ్డెర సంక్షేమ సంఘం నేతలు




**- వీరయ్య చిత్రపటానికి నివాళులు**

**కామేపల్లి, మార్చి 25 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన కొండాయిగూడెం సొసైటీ చైర్మన్ ధనియాకుల హనుమంతరావును అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రాయల రమణయ్య,ఐ ఎన్ టి యు సి ఫీల్డ్ అసిస్టెంట్ సంఘం జిల్లా కార్యదర్శి బత్తుల రాంబాబు, అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం మండల యూత్ అధ్యక్షులు బండి ఎల్లయ్య, రామకృష్ణ,అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు రాయల వీరన్న మంగళవారం పరామర్శించారు. ఇటీవల హనుమంతరావు తండ్రి ధనియాకుల వీరయ్య మృతి చెందటంతో పరామర్శించారు.ఈ సందర్భంగా వీరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు చల్లా వీరన్న,సహాయ కార్యదర్శి డి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రేడియం స్టిక్కర్ బోర్డు ఏర్పాటు

కల్లూరు, మార్చి 25, ప్రభాతవార్త:



కల్లూరు మేజర్ పంచాయతీ పరిధిలో గల పాత బస్టాండ్ దగ్గర సత్తుపల్లి నుంచి ఖమ్మం వెళ్లే రహదారి లో బస్టాండ్ దగ్గరలో డివైడర్ కనిపించక పైనుంచి ప్రయాణిస్తున్న వాహనాలు చాలా యాక్సిడెంట్లు జరుగుతున్నాయి. డివైడర్ ముందు ఎలాంటి డేంజర్ ఏర్పాటు లేవు. పరిస్థితిని గమనించిన కల్లూరు పోలీస్ శాఖ సిబ్బందితో కలిసి మంగళవారం రేడియం స్టిక్కర్ బోర్డును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖను మరియు కల్లూరు ఎస్సై హరిత లను కల్లూరు ప్రజలు, వాహనదారులు మరియు పి ఎస్ ఆర్ యూత్ ధరావత్ రవికుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కల్లూరు బస్టాండ్‌లో ఉచిత మజ్జిగ పంపిణీ

కల్లూరు, మార్చి 25, ప్రభాతవార్త :



సొంటి సుబ్బారావు వెంకటలక్ష్మి దంపతుల వివాహ వార్షికోత్సవము సందర్భంగా కల్లూరు బస్టాండ్ లో మంగళవారం ప్రయాణికులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. వేసవిలో ప్రయాణికుల ఇబ్బందులు గమనించి వారికి వేడి నుంచి కాస్త ఉపశమనం కలిగించాలని సంకల్పంతో మజ్జిగ పంపిణీ చేసినట్లు దాతలు తెలిపారు. ఈ సందర్భంగా సొంటి సుబ్బారావు వెంకటలక్ష్మి దంపతులకు, వారి కుటుంబ సభ్యులకు ప్రయాణికుల తరపున టీం సత్తుపల్లి తరపున హృదయపూర్వక వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రభుత్వ స్థలాలలో అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట లేదా

- నిద్ర వ్యవస్థలో అధికారులు
- సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా

అళ్లపల్లి మార్చి 25 ప్రభాతవార్త :



మండల కేంద్రంలో ప్రభుత్వ స్థలాలు రోడ్లు అక్రమాలకు గురవుతున్నాయని పట్టించుకునే నాధుడే కరువయ్యారని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా మండల కార్యదర్శి గోగ్గల వెంకటేశ్వర్లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రభుత్వ భూములలో అక్రమ కట్టడాలు రోడ్ల సైతం ఆక్రమించుకొని భవనాలు కడుతున్నారని మండల కేంద్రంలో ప్రభుత్వ వైద్యశాల ఆనుకొని లక్ష్మీనరసింహకుంట శిఖభూమి వరకు ప్రభుత్వ స్థలాలలో అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాలను అధికారులు పట్టించుకోని పాపాన పోలేదని వారు చర్యలు తీసుకోకపోవడం పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని వారన్నారు. ఇకనైనా అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని ఆళ్లపల్లి సెంటర్లో రోడ్డు అక్రమ వివాదం చిలికి చిలికి జఠిలమై రకరకాల చర్చలకు వివాదాలకు దారితీస్తుందని రోడ్డు వివాదం ప్రభుత్వ స్థలాలలో అక్రమ నిర్మాణాలపై విచారణ జరిపించి సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వ అధికారులకు డిమాండ్ చేస్తున్నామని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా నాయకులు పాల్గొన్నారు.

# ఐ.ఎన్.టి.యు.సిలో యువతకు ప్రాధాన్యం

- వైస్ ప్రెసిడెంట్ రజాక్

సత్తుపల్లి మార్చి 25 ప్రభాతవార్త :



సత్తుపల్లి జే.వి.యర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులో ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ మినిమం వేజెస్ అడ్వసరీ బోర్డ్ చైర్మన్ ఆదేశాల మేరకు కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఐఎన్టీయూసీ నూతన కమిటీలలో యువతకు ప్రాధాన్యమిస్తూ ఐఎన్టియుసి యూనియన్ బలోపేతానికి కృషి చేస్తున్నటువంటి కార్యకర్తలకు నియామక పత్రాలు మంగళవారం అందజేశారు. అనంతరం వైస్ ప్రెసిడెంట్ రజాక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఐఎన్టియుసి యూనియన్ ద్వారా మాత్రమే సింగరేణి భవిష్యత్తు ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయ సహకారాలతో, జనక్ ప్రసాద్ నాయకత్వంలో సింగరేణిలో నూతనంగా బొగ్గు బావులు సాధిస్తామని, సింగరేణి కార్మికుల చిరకాల కోరిక అయినటువంటి సొంత ఇంటి కల, కార్మికుల పెర్క్స్ పై ఆదాయపన్ను రద్దు చేసే విధంగా కృషి చేస్తామని తెలియజేశారు. అదేవిధంగా 136 సంవత్సరాల చరిత్రలో సింగరేణిలో కాంట్రాక్టు ఉద్యోగులకు 5000 రూపాయలు ఇప్పించిన ఘనత ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ సాధించామని తెలియజేశారు. ఐఎన్టియూసీ యూనియన్ సింగరేణి సంస్థ పరిరక్షణ, ఉద్యోగుల సంక్షేమం, ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలను కాపాడడం, నూతన హక్కుల సాధన విషయంలో ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన పోరాటం చేస్తుందని రజాక్ తెలియజేశారు. నూతనంగా కమిటీలో నియమితులైన మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ కాజా మొయినుద్దీన్, ఓల్డ్ సిహెచ్పి ఇన్చార్జి చంద్రమౌళి, మైన్స్ కమిటీలో సభ్యునిగా దావూద్ అలీ, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా జనగామ శ్రీనివాస్, నాగేంద్రరావు మరియు ఇతర నాయకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్, జాయింట్ సెక్రటరీ నాగ ప్రకాష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కాసర్ల సమ్మయ్య, సెంట్రల్ కమిటీ నాయకులు సకినాల సమ్మయ్య, రామారావు( ఫిట్ సెక్రెటరీ, జే.వి.ఆర్ ఓసి ), బాలాజీ ( ఫిట్ సెక్రటరీ, కిష్టారం ఓసి ), నాగేశ్వరరావు( ఫిట్ సెక్రటరీ, జే.వి.ఆర్ సి.హెచ్.పి ), జే.వి.ఆర్ ఓసి అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి, సురేష్, ఐ వి రెడ్డి, రామచందర్, దావూద్, నరేందర్, ఖాజా మొయినుద్దీన్, రత్నాకర్, కలవల శ్రీనివాస్, పొట్టి కిరణ్, మురళి, వెంకటస్వామి, జనగామ శ్రీనివాస్, షటక్ బాబు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో కల్లూరును మున్సిపాలిటీగా ప్రకటన చేయడం పట్ల హర్షం

కల్లూరు, మార్చి 25, ప్రభాతవార్త:




సత్తుపల్లి నియోజకవర్గంలోని కల్లూరు మేజర్ గ్రామ పంచాయతీని మున్సిపాలిటీ గా మారుస్తూ మంగళవారం అసెంబ్లీలో గౌరవ మంత్రి, ఐటీ మినిష్టర్ శ్రీధర్ బాబు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా కల్లూరు మండల ప్రజల తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కల్లూరును మున్సిపాలిటీ గా మార్చేందుకు ప్రత్యేక చొరవ చూపిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి, తుమ్మల నాగేశ్వరరావుకి, కల్లూరును కొత్త మున్సిపాలిటీగా మారుస్తూ ప్రత్యేక చొరవ తీసుకున్న సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ కు కల్లూరు మండల ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.




# చలివేంద్రాలు ప్రారంభించిన డాక్టర్ మట్ట, కమిషనర్

సత్తుపల్లి మార్చి 25 ప్రభాతవార్త :



సత్తుపల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పట్టణ పాత సెంటర్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, ఎడిబి బ్యాంక్ ముందు, సత్తుపల్లి బస్టాండ్ రింగ్ సెంటర్ లో మంగళవారం చలివేంద్రాలను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ సత్తుపల్లి మున్సిపల్ కమిషనర్ కొండ్ర నరసింహ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ వేసవి ఉష్ణోగ్రతలు రోజు రోజుకి పెరుగుతున్న దృష్ట్యా ప్రయాణికులు, ప్రజలు, మంచినీటికి ఇబ్బంది పడకుండా పై ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఈ కేంద్రాలను ప్రజల ఉపయోగించుకోవాలని డాక్టర్ మట్టా దయానంద కమిషనర్ నరసింహ లు కోరారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజల రాణి, సీనియర్ నాయకులు చల్లగళ్ల నరసింహ రావు, ఇమ్మనేని ప్రసాద్ రావు, దొడ్డా శ్రీనివాస్ రావు, కమల్ పాషా,పింగిలి సామేలు సత్తుపల్లి పట్టణ మాజీ కౌన్సిలర్స్ మరియు సత్తుపల్లి పట్టణ, మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతుని భార్యకు రెండు లక్షలు బీమా చెక్కు ఇచ్చినా మేనేజర్

సత్తుపల్లి మార్చి 25 ప్రభాతవార్త :



అనారోగ్య పరిస్థితుల కారణంగా సత్తుపల్లి మండలం తాళ్లమడ గ్రామానికి చెందిన సూర్యకాంత నవ కిరణ్ఇటీవల మృతి చందగా ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ వేణు మృతుని భార్య నాగలక్ష్మి కి రెండు లక్షల రూపాయలు విలువైన బీమా చెక్కును మంగళవారం అందజేయడం జరిగింది. అనంతరం బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ నేటి సమాజంలో పరిస్థితులు ఎలా మారుతుంటాయో ఎవరూ ఊహించిన పరిస్థితి, కుటుంబ యజమాని కి ఏదైనా ప్రమాదవశాత్తు ప్రమాదం జరిగితే ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉంటుందని,అందుకే ప్రతి ఒక్కరు బీమా చేసి కుటుంబానికి అండగా నిలవాలని పాత సెంటర్లో ఉన్న ఎస్ బి ఐ బ్రాంచ్ మేనేజర్ వేణు అన్నారు. మండల పరిధిలోని తాళమడ గ్రామానికి చెందిన సూర్యకాంతం నవ కిరణ్ గత రెండు నెలల క్రితం పి ఎం జె జె బి వై పథకం కింద 430 రూపాయలతో బీమా చేయించుకున్నాడు. అతను అనారోగ్య పరిస్థితులు మరణించగ అతని భార్య నాగలక్ష్మి 2 లక్షల బీమా చెక్కును పంపిణీ చేయటం జరిగిందని ఆయన అన్నారు. నిరుపేద కుటుంబం అవటంతో కుటుంబానికి ఎంతో కొంత అండగా భీమా సొమ్ము నిలుస్తుందని,ప్రతి ఒక్కరు భీమా పై అవగాహన పెంచుకొని బీమా చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ వీరాంజనేయులు, సి ఎస్ పి చల్లగుండ్ల వాసంతి ఉన్నారు.

# శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి



**కూసుమంచి, మార్చి 25 (ప్రభాతవార్త) :**
జిల్లాఓ తెలంగాణ ఎస్టీ (షెడ్యూల్ ట్రైబ్) మత్స్య కారులకు జరుగుతున్న జలాశయాలలో మత్స్య అభివృద్ధి : యాజమాన్య పద్ధతులు అను అంశంపై 3 రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణా మంగళవారం (1వ బ్యాచ్) 2వ రోజు విజయవంతంగా ముగిసింది. జిల్లా నుంచి 25 మంది మత్స్య కారులు హాజరైనారు. సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ (రిటైర్డ్), కృషి విజ్ఞాన కేంద్రం, గడ్డిపల్లి బి. లవ కుమార్ మాట్లాడుతూ..మత్స్య పరిశోధన స్థానం వారు కల్పిస్తున్న ఈ శిక్షణను తెలంగాణ రైతులందరూ సద్వినియోగపరుచుకుని భవిష్యత్తులో మన తెలంగాణ రాష్ట్రాన్ని ఆక్వా హబ్ కేంద్రంగా తీర్చిదిద్దడంలో సహకరించగలరని తెలిపారు. జలాశయాలలో స్టాకింగ్ చేయడం కోసం వాడే వివిధ రకాలైన చేప పిల్లల ఎంపికలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి రిజర్వాయర్ మేనేజ్మెంట్ గురించి మత్స్యకారులకు క్లుప్తంగా వివరించారు. డాక్టర్ ఎం. శ్యామ్ ప్రసాద్, సీనియర్ శాస్త్రవేత్త, హెడ్ మాట్లాడుతూ...జలాశయాలలో మత్స్య అభివృద్ధి.. యాజమాన్య పద్ధతులు అను అంశంపై జరుగుతున్న ఈ శిక్షణ కార్యక్రమాన్ని మన తెలంగాణ మత్స్యకారులందరూ సద్వినియోగపరచుకోవాలని తెలిపారు. పి శాంతన్న పీహెచ్డీ స్కాలర్, కాలేజ్ ఆఫ్ ఫిషరీస్ సైన్స్, ఆంధ్రప్రదేశ్ ఫిషరీస్ యూనివర్సిటీ, ముత్తుకూరు నెల్లూరు మాట్లాడుతూ జలాశయాలలో చేపలు పెంచే విధానాలైన పంజరాలలో చేపల పెంపకం, దడిలలో చేపల పెంపకం అను రెండు అంశాల గురించి ఖమ్మం జిల్లా షెడ్యూల్డ్ ట్రైబ్ మత్స్యకారులకు సంక్షిప్తంగా వివరించారు. బి. రవీందర్ మత్స్య శాస్త్రవేత్త జలాశయాలలో చేపల పట్టుబడి కోసం వాడే వివిధ రకాల వలల గురించి, వలల తయారీలో వాడే వివిధ రకాల పనిముట్ల గురించి, ఫ్లోటర్స్ గురించి క్లుప్తంగా వివరించి క్షేత్రస్థాయిలో వారి స్వాహస్తాలతో చేపలు పట్టడానికి వాడే వివిధ రకాలైన వలలను తయారు చేయించారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

# ఆరు గ్యారెంటీలను సంపూర్ణంగా అమలు చేయాలి

**నేలకొండపల్లి, మార్చి 25 ప్రభాతవార్త:**
ఎన్నికలకు ముందు కాంగ్రేస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను సంపూర్ణంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు మంగళవారం నేలకొండపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అంతకు ముందు స్దానిక సిపిఎం పార్టీ కార్యాలయం నుంచి వారు మండల తహసీల్దార్ కార్యాలయం వరకు ప్రభుత్వంకు వ్యతిరేకంగా నినాధాలు చేస్తూ భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రేస్ పార్టీ అధికారం లోకి వస్తే వంద రోజులలో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి ఏడాదిన్నర కావస్తున్నా నేటి వరకు పరిష్కారం




చేయలేదని ఆయన విమర్శించారు. ప్రజలకు హామీ ఇచ్చి అమలు చేయలేక పోవడం ప్రభుత్వ అసమర్ధ, నిర్లక్ష్యంకు అద్దం పడుతుందని ఆయన అన్నారు. ఆరు గ్యారెంటీల అమలు పట్ల కాం గ్రేస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఆయన తీవ్రంగా ధ్వజమెత్తారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేయకపోతే వేలాది మంది ప్రజలతో పెద్దఎత్తున ఆంధోళన చేస్తామని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రంను సిపిఎం నాయకులు స్దానిక మండల తహసీల్దార్ బి.మాణిక్యరావుకు అందచేసారు. ఈ ఆంధోళనా కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, షేక్.బషీరుద్దీన్, మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, మండల సిపిఎం నాయకులు ఏటుకూరి రామారావు, రచ్చ నర్సింహారావు, భూక్య కృష్ణ, పగిడికత్తుల నాగేశ్వరరావు, బెల్లం లక్ష్మి, మందడపు మురళీకృష్ణ, రాసాల కనకయ్య, కట్టెకోల వెంకన్న, మారుతి కొండలరావు, డేగల వెంకటేశ్వరరావు, దండా సూర్యనారాయణ, ఎడ్ల తిరుపతిరావు, రాసాల నవీన్, శీలం అప్పారావు, బొడ్డు మధు, పెద్దిరాజు నరసయ్య, గుత్తా లక్ష్మీనర్సయ్య, అమరబోయిన భిక్షమయ్య, రావెళ్ళ అజయ్‌కుమార్ , సామాల

## ఆరు గ్యారెంటీల అమలు కోసం నేడు ధర్నా..

**కూసుమంచి, మార్చి 25 (ప్రభాతవార్త) :**
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలు చేపట్టాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం ధర్నాకు పిలుపు ఇవ్వడం జరిగిందని మండల సీపీఎం కార్యదర్శి తోటకూరి రాజశేఖర్ తెలిపారు. మండలవ్యాప్తంగా ప్రచారం . కరపత్రాలు పంపిణీ చేసినట్లు తెలిపారు.మండలంలోని పార్టీ నాయకత్వం ప్రజలను కలవడం జరిగిందని, భూ సమస్యలు, రేషన్ కార్డు తదితర సమస్యలన్నింటి పరిష్కారం కోసం ఉదయం 10:30 గంటలకు మండల సీపీఎం పార్టీ కార్యాలయం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించి అనంతరం ధర్నా కొనసాగుతుందన్నారు. ఈ ధర్నా కార్యక్రమానికి మండల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## విద్వత్ కళాపీఠం సేవలు అభినందనీయం



**నేలకొండపల్లి, మార్చి 25 ప్రభాతవార్త:**
భక్తరామదాసు విద్వత్ కళాపీఠం చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని నేలకొండపల్లి ఎస్సై పి.సంతోష్ అన్నారు. మంగళవారం నేలకొండపల్లి లోని భక్తరామదాసు ధ్యాన మందిరం నందు భక్తరామదాసు విద్వత్ కళాపీఠం ఆధ్వర్యంలో 60మంది పేదలు, వికలాంగులు, వయోవృద్ధులు, గ్రామ పంచాయతీ పారిశుద్ధ కార్మికులకు దుప్పట్లను స్దానిక ఎస్సై పి.సంతోష్ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి పా.శ్రీనివాసరావు, భక్తరామదాసు విద్వత్ కళాపీఠం అధ్యక్షుడు సాధు రాధాకృష్ణమూర్తి, సభ్యులు పెండ్యాల గోపాలకృష్ణమూర్తి, నంచర్ల దేవీప్రసాదు, వాసం లక్ష్మయ్య, మన్నె కోటేశ్వరరావు, ఓరుగంటి నారాయణరావు, అర్చకులు సౌమిత్రిరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ విఆర్‌వో సీతారామయ్య గుండెపోటుతో మృతి

**నేలకొండపల్లి, మార్చి 25 ప్రభాతవార్త:**



తిరుమలాపురంకు చెందిన మాజీ విఆర్‌వో చెరువు సీతారామయ్య (84) సోమవారం రాత్రి గుండెపోటుకు గురై మృతి చెందారు. మృతుడు సీతారామయ్య కు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మంగళవారం మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, పైనంపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, మండల బిఆర్ఎస్ నాయకులు కమదన ప్రవీణ్, చెరువు నర్సింహరావు, అజయ్, భూక్య వెంకటేశ్వర్లు, సిద్దయ్య, పయిడిమర్రి వెంకటేశ్వరరావు తదితరులు మృతుడు చెరువు సీతారామయ్య భౌతికకాయంను సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులకుప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

## ఆశ వర్కర్‌ల ధర్నా

**నేలకొండపల్లి, మార్చి 25 ప్రభాతవార్త:**



హైదరాబాద్‌లో శాంతియుతంగా ప్రదర్శన నిర్వహిస్తున్న ఆశ వర్కర్‌ల పైన పోలీసులు దౌర్జన్యం జరపడంను నిరసిస్తూ మంగళవారం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు ఆశ వర్కర్‌లు ధర్నా నిర్వహించారు. అనంతరం మెడికల్ ఆఫీసర్‌కు వినతిపత్రం అందచేసారు. ఈ కార్యక్రమంలో కేవి రామిరెడ్డి, పగిడికత్తుల నాగేశ్వరరావు, చారీ, ఆశ వర్కర్‌ల సంఘం అధ్యక్ష,కార్యదర్శులు భాణోత్ విజయ, గార్లపాటి జ్యోతి, ఆశ వర్కర్‌లు సూరేపల్లి జ్యోతి, శైలజ, ప్రమీల, విజయ, అరుణ, ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

## సమస్త మానవాళి భగవంతుని సంతానమే

**- అందరు భగవంతుని అనుగ్రహమునకు అర్హులు**

**- శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన జీయర్‌స్వామి**



**మేళ్లచెరువు మార్చి 25 ప్రభాతవార్త**
స్థానిక మై హోం ఇండస్ట్రీయస్ మహా సిమెంట్ శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం బ్రహ్మోత్సవముల కార్యక్రమాలలో భక్తులనుద్దేశించి శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన జీయర్‌స్వామి మాట్లాడుతూ సమస్త మానవాళి భగవంతుని సంతానమేనని, అందరు భగవంతుని అనుగ్రహమునకు అర్హులేనని ఆశీర్వదించి మంగళ శాసనములు చేశారు. మై హోం ప్రాంగణంలోగల పవిత్ర దేవాలయంలో, పవిత్ర గోశాలలో ప్రతి నిత్యం నిష్టతో, నిబద్ధతో, భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించడం వలన స్వామివారి అమ్మవార్ల అనుగ్రహము సంపూర్ణంగా లభించి పరిశ్రమ దినదినాభివృద్ధి చెందుతున్నదని అన్నారు. భారతదేశం అంతటా సత్ సంప్రదాయంగా అనేక భగవత్ ఆలయములు ఆగమ పద్ధతిలో శాస్రోక్తంగా నిర్మించి నిత్య పూజా కార్యక్రమాలు, ఉత్సవములు సక్రమంగా, శ్రద్ధగా, భక్తిగా దేశ ప్రజలంతా నిర్వహించడం వలన భారతదేశం దినదినాభివృద్ధి చెందుతుందన్నారు. రాబోయే రోజుల్లో భారతదేశమునకు ఉజ్వల భవిష్యత్ ఉన్నదని, భారత్ ఇంకా గొప్పగా అభివృద్ధి చెందటం ఖాయమని మంగళ శాసనములు చేశారు. ఈ కార్యక్రమాల్లో శ్రీశ్రీశ్రీ త్రిదండి అహోబిళ రామానుజస్వామి, రామానుజదాసులు డాక్టర్ జూపల్లి

## గోపాలమిత్ర పశువైద్య శిబిరం విజయవంతం

**నేలకొండపల్లి, మార్చి 25 ప్రభాతవార్త:**
జిల్లా పశుగణాభివృద్ధి సంస్ధ ఆధ్వర్యంలో మంగళ వారం సదాశివపురం



గ్రామం నందు గోపాలమిత్ర పశువైద్య శిభిరంను విజయవంతంగా నిర్వహించారు. ఈ శిభిరంలో 27 పశువులకు గర్భకోశ వ్యాధుల పరీక్షలను పశువైద్యులు చేసారు. ఉచితంగా మందులు పంపిణీ చేసారు. అలాగే, లేగదేడల ప్రదర్శనలో పాల్గొన్న మూడు దూడలకు బహుమతులను అందచేసారు. అన్ని దూడలకు నట్టల మందు త్రాగించి, బలం మందులు పంపిణీ చేసారు. అంతేకాక, 15 పశువులకు సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్‌వైజర్ జే.శంకరయ్య, గోపాలమిత్రలు పాండురంగయ్య, ఎడవెల్లి నర్సింహారావు, నాగేశ్వరరావు, ప్రసాదు, వెంకట్రావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రూ. 188 కోట్ల 31 లక్షలతో ఖమ్మం నగర బడ్జెట్ఆమోదం



**- 60 డివిజన్‌లలో పన్నుల రీ అసెస్మెంట్ సర్వే నిర్వహణకు చర్యలు**
**-60 డివిజన్లను ఐదు జోన్లుగా విభజించి పాలన సాగించేందుకు ప్రణాళికలు**
**-ప్లాస్టిక్ రహిత ఖమ్మం నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి: కలెక్టర్**



*ఖమ్మం కార్పొరేషన్, మార్చి 25: ప్రభాతవార్త*

202526 ఆర్థిక సంవత్సరానికి రూ 188 కోట్ల 31 లక్షల రూపాయలతో ఖమ్మం నగర బడ్జెట్ ఆమోదం పొందినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ అధ్యక్షతన నిర్వహించిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, నగర పాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ లతో కలిసి పాల్గొన్నారు.

ఖమ్మం నగరపాలక సంస్థ కు సంబంధించి 2025 2026 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ అంచనాలు, ఆదాయ, ఖర్చు వివరాలు, 20242025 సవరించిన బడ్జెట్ తదితర అంశాలపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. 20252026 ఆర్థిక సంవత్సరానికి ఖమ్మం నగరపాలక సంస్థ కు 188 కోట్ల 31 లక్షల రూపాయలతో బడ్జెట్ ను ఆమోదించడం జరిగింది. ఇంటి పన్ను ద్వారా 33 కోట్ల 92 లక్షలు, సర్ చార్జ స్టాంప్ డ్యూటీ ద్వారా 13 కోట్లు, పన్నేతర ఆదాయం ద్వారా 55 కోట్ల 90 లక్షల ఆదాయం సమకూరుతుందని బడ్జెట్ లో అంచనా వేయడం జరిగిందని అన్నారు. రాబోయే ఆర్థిక సంవత్సరంలో ఔట్ సోర్సింగ్ సిబ్బంది వేతనాలు, పారిశుధ్య నిర్వహణ, విద్యుత్ చార్జీలు, రుణాల చెల్లింపు, 10!! గ్రీన్ బడ్జెట్ కలుపుకొని చార్జీ వ్యయం క్రింద 65 కోట్ల 5 లక్షల రూపాయలను కేటాయించడం జరిగిందని అన్నారు. ఇంజనీరింగ్ విభాగం నిర్వహణ ఖర్చు, సాధారణ పరిపాలన టౌన్ ప్లానింగ్ కు 14 కోట్ల 12 లక్షల రూపాయలు, క్యాపిటల్ ఖర్చు కు 23 కోట్ల 65 లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందని అన్నారు. ప్రణాళికేతర నిధులు, ప్రణాళిక నిధులు, ఇతర గ్రాంట్స్ ద్వారా ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో వచ్చే ఆర్థిక సంవత్సరం 78 కోట్ల 72 లక్షల క్యాపిటల్ ప్రాజెక్ట్స్ ఫండ్ బడ్జెట్ అంచనాలను రూపొందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. బడ్జెట్ ప్రాథమిక లెక్కలపై లోతుగా చర్చ పెట్టడం జరిగిందని అన్నారు. ఆస్తి పన్ను వసూలు లక్ష్యాలను పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

కార్పోరేషన్ పరిధిలో ఆస్తి పన్ను, ఇతర పన్నులు రీ అసెస్మెంట్ చేసి ఆదాయ మార్గాలు పెంచేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. కార్పోరేషన్ లో గతంలో ఎక్కడా లేని విధంగా వరదలు వచ్చిన సమయంలో అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు సంయుక్తంగా పని చేశారని కలెక్టర్ ప్రశంసించారు. వరదలు వచ్చిన ప్రాంతాల్లో ఆస్తి పన్ను సడలింపులో సైతం పాలనావర్గం మంచి నిర్ణయం తీసుకుందని కలెక్టర్ అభినందించారు. ఎల్.ఆర్.ఎస్. ద్వారా కూడా కార్పోరేషన్ కు ఆదాయం వస్తుందని, వాటిని సైతం సరిగ్గా వినియోగించేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని అన్నారు.

టౌన్ ప్లానింగ్, అద్దెల ద్వారా వచ్చే ఆదాయం, పన్నుల వసూలు మొదలగు ఆదాయ మార్గాలు పెంచుకోవడం, గతం కంటే 25 శాతం ఆదాయం పెరిగిందని కలెక్టర్ తెలిపారు. కార్పొరేషన్ లో అధిక ప్రాధాన్యత ఎక్కడ ఉందో పాలక వర్గంలో చర్చ జరిపి ఆ పనులను మొదట చేపట్టాలని అన్నారు. డ్రైయినేజ్ ప్లాన్ పై దృష్టి పెట్టుకోవాలని అన్నారు. ప్రాథమిక అవసరాలకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని కలెక్టర్ అన్నారు. పూణే నగరం వెళ్ళి అక్కడ జరుగుతున్న మంచి ప్రాక్టీసెస్ ఇక్కడ అమలుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అర్బన్ కు ప్రత్యేకంగా ఇద్దరు తహసిల్దార్, ముగ్గురు సర్వేయర్లు ఏర్పాటు చేసే విధంగా ప్రయత్నాలు జరుగుతున్నాయని, నెల రోజులలో ప్రభుత్వం నుంచి ఆమోదం లభిస్తుందని అన్నారు. దూరదృష్టితో మాస్టర్ ప్లాన్ ను తయారు చేస్తున్నామని అన్నారు. భూ గర్భ జలాలు పెంచుకునేందుకు నిర్మించే ప్రతి భవనంలో ఇంకుడు గుంత ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్లాస్టిక్ రహిత ఖమ్మం జిల్లాగా రూపుదిద్దేందుకు ప్రణాళిక బద్దంగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులకు తప్పనిసరిగా గౌరవం అందించాలని, అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేనే మంచి ఫలితాలు లభిస్తాయని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ. ఖమ్మం నగరంలో తీగల వంతెన నిర్మాణానికి సంబంధించి పనులు వేగవంతం చేయడంలో భాగంగా స్మశాన వాటిక అభివృద్ధికి ఎంపీ, ఎమ్మెల్సీల నిధులలో భాగంగా 4 కోట్లు కేటాయించాలని మంత్రి ప్రతిపాదనను అందరం ఆమోదించామని అన్నారు.

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఖమ్మం పట్టణ రూపు రేఖలు మారిపోయాయని అన్నారు. వీధి దీపాలకు అంచనా మించి ఖర్చు కావడం జరిగిందని, దీనికి గల కారణాలు రివ్యూ చేసుకోవాలని అన్నారు. నగరంలో విపరీతమైన దోమలు ఉన్నాయని, దోమల నియంత్రణకు కేటాయించిన బడ్జెట్ పూర్తి స్థాయిలో ఖర్చు చేయాలని అన్నారు. ప్రతి డివిజన్ లో జరిగే అభివృద్ధి పనుల సమాచారం సంబంధిత ప్రజా ప్రతినిధులకు తప్పనిసరిగా అందించాలని అన్నారు.

విలీన పంచాయతీలపైనే దృష్టి..- పునుకొల్లు నీరజ, మేయర్, ఖమ్మం నగర పాలక సంస్థమావేశంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ.. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విలీన పంచాయతీల అభివృద్ధిపైనే దృష్టిసారించాలని సూచించారని, మంత్రి ఆదేశాలతో. విలీన పంచాయతీలకే వార్డు బడ్జెట్ అధికంగా కేటాయించామని, ఆ నిధులను ఖర్చు చేస్తామని అన్నారు. రోడ్లపై రోడ్లు నిర్మించమని, డ్రైనేజీలపై డ్రైనేజీలు కట్టమని, రోడ్లు లేని చోట రోడ్లు వేస్తామని, డ్రైనేజీలు లేని చోట డ్రైనేజీలు నిర్మిస్తామని అన్నారు.

ప్రజా సమస్యలపై చర్చించేందుకు వచ్చే నెల మొదటి వారంలో మరోసారి కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తామని అన్నారు. ఆ సమావేశంలో అందరి కార్పొరేటర్ల నుండి సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ.. కార్పోరేషన్ ఆదాయం పెంచాలనే లక్ష్యంతో ముందుగా 43వ వార్డులో పన్నుల రీ అసెస్మెంట్ చేయడం ద్వారా 60 లక్షల వరకు ఆదాయం పెరిగిందని, రాబోయే ఆర్థిక సంవత్సరంలో 60 వార్డులలో రీ అసెస్మెంట్ సర్వే నిర్వహణకు ప్రణాళికలు రూపొందించామని అన్నారు. నగరంలో వ్యాపారాలు నిర్వహించే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్ కలిగి ఉండేలా, రిజిస్ట్రేషన్ చేసుకునేలా సర్వే చేపడతామని అన్నారు. నగరంలో వాణిజ్య సంస్థలు కేవలం 7 వేలు మాత్రమే రిజిస్టర్ అయ్యాయని, క్షేత్రస్థాయిలో ఈ సంఖ్య అధికంగా ఉన్న నేపథ్యంలో మరోసారి సర్వే చేపట్టడం జరుగుతుందని అన్నారు. నగరంలో 60 డివిజన్లను 5 జోన్ లుగా (నార్త్, సౌత్, ఈస్ట్, వెస్ట్, సెంట్రల్) విభజించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని రాబోయే కౌన్సిల్ సమావేశంలో ప్రజాప్రతినిధుల ముందు ఈ ప్రణాళిక ఉంచుతామని అన్నారు. ప్రతి జోన్ లో రెవెన్యూ అధికారి, పారిశుధ్య ఇన్స్పెక్టర్, డేటా ఎంట్రీ ఆపరేటర్, ఏఈ టౌన్ ప్లానింగ్ ఉండేలా చూస్తామని, చిన్న చిన్న సమస్యలు జోనల్ స్థాయిలో పరిష్కరించేలా చూస్తామని అన్నారు. పారిశుధ్య నిర్వహణ కోసం 131 వాహనాలలో జిపిఎస్ ట్రాకర్, పారిశుధ్య ఇన్స్పెక్టర్లకు జిపిఎస్ వాకి టాకీలు ఏర్పాటు చేశామని, వీటి ద్వారా పారిశుధ్య నిర్వహణ మెరుగుపడిందని అన్నారు.

భవిష్యత్తులో జవాన్లకు సైతం వాకి టాకీలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రతి డివిజన్ కు 2 అదనపు పారిశుధ్య కార్మికులను కేటాయించడం జరుగుతుందని అన్నారు. పారిశుధ్య కార్మికులకు టర్మ్ భీమా అందించామని, రాబోయే సంవత్సరం హెల్త్ బీమా అందిరించేందుకు కృషి చేస్తామని అన్నారు. 19 నూతన ట్రాక్టర్లు, 30 ఆటోలు, 2 గడ్డి కోత యంత్రాలు , 2 డీ సిల్టింగ్ యంత్రాలు, 2 వాక్యూం యంత్రాలు కొనుగోలుకు టెండర్లు పిలిచామని అన్నారు. వారం రోజులలో రోడ్డు స్వీపింగ్ యంత్రం డెలివరీ అవుతుందని అన్నారు. ప్రతి డివిజన్ పరిధిలో అవసరమైన నూతన రోడ్లు డ్రైయిన్లు, నీటి సరఫరా లైను, వీద్యుత్ లైన్ నిర్మాణం కోసం సమగ్ర సర్వే చేపడతామని అన్నారు. అక్రమాల నిర్మూలన కోసం డిసిఎం, డిఆర్ఎఫ్ లతో కలిసి ఒక ప్రత్యేక బృందం ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని అన్నారు. నగర పాలక కార్పోరేటర్ కమర్తపు మురళీ మాట్లాడుతూ,.. నగరంలో గ్రౌండ్ ఫ్లోర్ కు అనుమతి తీసుకొని ఆక్రమంగా మూడు నాలుగు ఫ్లోర్లు నిర్మిస్తున్నారని వీటికి కూడా ఆస్తి పన్ను వసూలు చేయాలని సూచించారు. అద్దెల క్రింద మనకు వచ్చే ఆదాయం చాలా తక్కువగా ఉందని, దీనిని పెంచుకోవాలని అన్నారు.

కమ్యూనిటీ హాల్స్ ను మరమ్మత్తు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కోరారు. ఖమ్మం నగరం మాస్టర్ ప్లాన్ కావాలని తెలిపారు. మాస్టర్ ప్లాన్ లేని కారణంగా 10 వేల ఇండ్ల వరకు అనుమతులు లేకుండా ఇంటి పన్ను వసూలు చేయలేక పోతున్నామని అన్నారు. ఖమ్మం కార్పొరేషన్ కు తహసిల్దార్, సర్వేయర్ ఫుల్ టైం అందుబాటులో ఉండాలని అన్నారు. నీటి బిల్లు ప్రతి ఒక్కరు చెల్లించేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు, మునిసిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సర్కిల్ పరిధిలో నూతనంగా 149 కెపాసిటర్ బ్యాంకులు ఏర్పాటు

### - కొత్తగూడెం ఎస్ఈ మహేందర్

*లక్ష్మీదేవిపల్లి, మార్చి 25 - ప్రభాతవార్త:*

వినియోగదారులకు మరింత మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించే లక్ష్యంగా భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ పరిధిలో కెపాసిటర్ బ్యాంకులు 149 పెట్టినట్లు సూపెరింటెండింగ్ ఇంజనీర్ జి.మహెందర్ తెలిపారు. ఇప్పటివరకు లైన్‌లలో కెపాసిటర్ బ్యాంకులు 65 పెట్టినట్లు వివరించారు. వోల్టేజ్‌లో హెచ్చు తగ్గులు లేకుండా ఎంతగానో కెపాసిటర్ బ్యాంకులు ఉపయోగపడుతాయని అన్నారు. కెపాసిటర్ బ్యాంకులు పెట్టడం వలన సబ్‌స్టేషన్, లైన్లలో విద్యుత్ సరఫరాలో ఓవర్ లోడ్ కాకుండా నియంత్రిస్తున్నదన్నారు. సబ్‌స్టేషన్లలో 1 ఎంవీఏఆర్, 2 ఎంవీఏఆర్ కెపాసిటర్లు పెడుతున్నామని, అలాగే 11 కెవి లైన్లలో 600 కేవీఏఆర్ కెపాసిటర్లు అమర్చడం వలన పవర్ ఫాక్టర్ మెరుగు పడుతుందని అన్నారు. వ్యవసాయ పంపుసెట్లకు, పారిశ్రామిక ఫీడర్లకు లోవోల్టేజ్ వలన మోటార్లు కాలిపోకుండా ఉండేందుకు కెపాసిటర్ బ్యాంకులు దోహద పడుతాయన్నారు. టెక్నికల్ నష్టాలు ఘననీయంగా తగ్గుతాయని, పరికరాల మన్నిక కూడా చాల కాలం పెరుగుతుందని అన్నారు.

## ఒకే దేశం - ఒకే ఎన్నిక కార్యక్రమం



*తల్లాడ, మార్చి 25, ప్రభాతవార్త*

బిజేపి మండల అధ్యక్షుడు చల్లా నాగులు ఆధ్వర్యంలో మంగళవారం ఒకే దేశం - ఒకే ఎన్నిక కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిధిగా జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు మాట్లాడుతూ ఒకే దేశం - ఒకే ఎన్నిక కార్యక్రమం అనేది కేవలం పరిపాలనా సంస్కరణ మాత్రమే కాదు, దేశ ప్రజాస్వామ్య సంప్రదాయాన్ని మరింత ప్రభావవంతంగా, సజావుగా మార్చే దిశగా కీలక ముందడుగు అన్నారు. ఈ కార్యక్రమంలో సంగీతం సాయి చంద్, రాయల రమేష్, బాలాజీ నాయక్, వేమారెడ్డి, పులి వెంకటేశ్వర్లు, ఉద్దగిరి రామారావు, చౌడా నాగేశ్వరరావు, వేము అశోక్, కటికి నరసింహారావు, గురునాథం, సామినేని వెంకటేశ్వరరావు, పులి వెంకటేశ్వర్లు, యుద్దనపూడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి విగ్రహావిష్కరణకు హాజరు కావాలని ఆహ్వానం

*తల్లాడ, మార్చి 25, ప్రభాతవార్త*



ఈ నెల 29వ తేదీ సాయంత్రం తన తండ్రి విగ్రహ నిర్మాణ మహోత్సవానికి హాజరు కావాల్సిందిగా దివంగత జక్కంపూడి కృష్ణమూర్తి తనయులు జక్కంపుడి కిషోర్, జక్కంపూడి రాములు కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్‌ను కలిసి ఆహ్వానించారు. మంగళవారం సాయంత్రం మండల పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్‌తో కలిసి వెళ్ళి తండ్రి స్మారకార్ధం గ్రామస్థులు విగ్రహం ఏర్పాటు చేశారని కార్యక్రమానికి తప్పక హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సామినేని రామప్పారావు, జక్కంపూడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.